VISALAANDHRA VIJAYAWADA PHONE: No 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

Homely CHAPPALS KANPUR
అనితి బూటుషాపు లలో దొరకును
మాకూర నాగేశ్వర్ స్టోర్సు,
వివరములకు: విజయవాడ-1.

విశాలాంధ్ర

సంపుటి 10] విజయవాడ • 9 ఫిబ్రవరి 1961 గురువారం • [సంచిక 314

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్స్ మారావూరు కర్నూలు జిల్లా

జబల్‌పూర్‌లో పోలీసుకాల్పులఫలితంగా పదిమంది మరణం

అత్యాచారానికి గురియైన యువతి ఆత్మహత్య ఉదంతం పై తిరిగి కల్లోల ప్రజ్వలన

దుర్ఘటనలుజరిగిన ప్రాంతానికి తిరిగి సైన్యం తరలింపు

జబల్‌పూర్, ఫిబ్రవరి 8

జబల్‌పూర్‌లో గతరాత్రి పోలీసుకాల్పుల ఫలితంగా పదిమంది చనిపోయారని, 28 మంది గాయపడ్డారని అధికారయుతంగా వార్తలు అందాయి

ఎంత మంది చనిపోయారో తెలుసుకొనడానికి పోలీసులింకా ప్రయత్నం చేస్తూనేవున్నారు

ఘర్షణలు జరిగిన ప్రదేశాలనుప్రత్యక్షంగా దర్శించడానికి డిప్యూటి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌తో సహా పోలీసు కమిషనర్ శ్రీ సి. యల్ గుప్తా వెళ్ళారు

గుమిగూడిన జనాన్ని చెదరగొట్టడానికి కాల్పులు జరిపినట్లు పోలీసులు అంటున్నారు

గత ఆదివారంనాడు జబల్‌పూర్ నుండి ఉపసంహరించబడిన సైన్యాన్ని మళ్ళీ పట్టణానికిపిలిపించారు హింసాయుత చర్యలు జరక్కుండా చూడడంలో పోలీసులకు సహాయంగానే వీరిని పిలిపించినట్లు అధికారులు అంటున్నారు

వివిధ మతస్తుల మధ్య సంభవించిన ఘర్షణల ఫలితంగా చాలా మందికి గాయాలు తగిలాయి. ప్రత్యేకంగా హనుమంతార్ ప్రాంతంలో యెక్కువగా గాయాలు తగిలాయి రఘోరా సభాస్, నూజీ మొహల్లాండ్, నయా మొహల్లా ప్రాంతాల్లోకూడా ఘర్షణలు జరిగాయని వార్తలు చేరాయి

ఆ ప్రాంతాల్లోని కుటుంబాలను సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు

ఒక కళాశాల బాలికపై మరో మతానికిచెందిన యిద్దరు వ్యక్తులు దౌర్జన్య చర్యలు గత శనివారంనాడు చేశారన్న ఉదంతంపై ఘర్షణలు చెలరేగ వారంభించాయి ఆ బాలిక ఆత్మహత్య చేసుకోవటంతో ఆవార్తఘర్షణలను తీవ్రతరం చేసింది

ఆ తర్వాత పరిస్థితి మెరుగు కాబోచింది నిన్నసాయంత్రం పరిస్థితులు ప్రశాంతంగానే వున్నాయని, విద్యాసంస్థలు తెరువబడ్డాయని అధికారయుతవార్తలుతెలుపబడ్డాయి పరిస్థితిమెరుగైందన్న ఉద్దేశ్యంతోనే కర్ఫ్యూను కూడా యెత్తివేశారు

కాని గతరాత్రి జరిగిన సంఘటనవల్ల పోలీసులంతా మళ్ళీ కల్లోల ప్రాంతాలకు వెళ్ళిపోయారు

గృహదహనాలు కూడ జరుగుతున్నాయని వార్తలు వస్తున్నందున పరిస్థితిని అదుపులో పెట్టేందుకు ఫైర్ ఇంజన్లన్నింటినీ సమాయత్త పరుస్తున్నారు అయితే అలాంటి వార్తల వివరాలు ఇంకా తెలియలేదు

కల్లోలిత ప్రాంతాల్లో పరిస్థితి చాల ఉద్రేకంగా వున్నదని అధికారులకు వచ్చిన వార్తలు తెలియ జేస్తున్నాయి

గతరాత్రి కొన్ని ఇండ్లకు నిప్పంటించగా అవి నేటి ఉదయం వరకూ కాలుతూనే వున్నాయి వీధులలో జనం చాల తక్కువగా కనిపిస్తున్నారు మార్కెట్టు మూసివేసి వున్నది

కల్లోలిత ప్రాంతాలనుండి సురక్షిత ప్రాంతాలకు కుటుంబాలు వెళ్ళిపోతున్నాయి

కాల్పులు సాగించడానికి వీలయ్యే ఆయుధాలు, కత్తులు మొదలైన చాల ఆయుధ సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుకూడ వార్తలు అందాయి

గతరాత్రి కిల్లోలాల్లో చనిపోయిన యిద్దరు జే హాలు హనుమంతక్ తటాకంలో తేలియుండగా నేడు బయటికి తీశారు

కొట్లాటలో మండుతున్న కొయవులు యాసిడ్ బల్బులు వినియోగించారు.

జబల్‌పూర్ కమిషనర్ శ్రీ సి యల్ గుప్తా చేసిన పత్రికా ప్రకటనలో యిలా వున్నది

"మంగళవారం రాత్రి 9-15 గంటలకు మతికిల్లోలాలు మళ్ళీ చెలరేగాయి

మతదురహంకారులు అల్లరులు ప్రారంభించారు అనేకరకాలైన ఆయుధాలతో కొట్లాటకు దిగారు ఒక మతానికిచెందినవారి ఇండ్లను మరో మతస్థులు తగులబెట్టడం, దోపిడీ చేయడం, ఆ యిండ్లలో నివసించే వారిపై అత్యాచారాలకు దిగడం లాంటివి సాగించారు"

మంత్రి ఉద్యోగాలుఖాళీ!

లక్నో, ఫిబ్రవరి 7

"సుమారుతాలు ఉద్యోగాలు లేక సతమతమవుతున్నారు కాని విచిత్రమేమంటే ఉత్తరప్రదేశ్‌లో మంత్రి ఉద్యోగాలకు ఖాళీలు చాలా ఉంటున్నాయి" అని ఉత్తరప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ త్రిలోక్ సింగ్ నేడు గవర్నరు ప్రసంగంపై మాట్లాడుతూ అన్నారు. లంచగొండులని ఆరోపణలు వచ్చినవారిని పైకం ప్రస్తుత మంత్రివర్గంలోకి తీసుకొంటున్నారు సరికదా, అటువంటివారి కోసం ఇంకా ఖాళీలు అట్టేపెడుతున్నారని శ్రీ సింగ్ విమర్శించారు.

సంత్ ఫతేసింగ్ నెహ్రూసంభాషణలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

అకాలీదళ నాయకుడు సంత్ ఫతేసింగ్ నేడు ప్రధానిజవహర్‌లాల్‌నెహ్రూతో కలసి పంజాబీసుబా సమస్యపై సుమారు గంటా కలసి నిముషాలసేపు సంభాషణలు జరిపారు

సంభాషణల అనంతరం శ్రీ నెహ్రూ పత్రికలవారితో మాట్లాడుతూ మరి కొన్నాళ్ళ తర్వాత తిరిగి తాను సంత్ ఫతేసింగ్‌ను కలుసుకో వచ్చునని అన్నారు

"మేము ఒకరికొకరికి చెప్పుకోవలసింది చాలా ఉందని శ్రీ నెహ్రూ అన్నారు"

"అకాలీదళం వారు లేవనెత్తిన దానినిబట్టి మీరు మళ్ళీ సంత్ ఫతేసింగ్‌ను కలుస్తారా లేక మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకుంటారా?" అని అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం యిస్తూ ఆ విషయం తనకేమీ తెలియదని అన్నారు

భూటాన్‌రాజు ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

భూటాన్ సుప్రీంరాజు జిగ్మీ దోర్జీ వుంగ్‌చక్ మూడువారాలపాటు భారతదేశంలో ఉండటానికి నేడిక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు ప్రధాని నెహ్రూ, తదితరులుస్వాగతం యిచ్చారు భారత విమానశాఖ విమానంపై శ్రీ దోర్జీ కలకత్తానుండి ఢిల్లీ వచ్చారు



అభివృద్ధి ప్రణాళిక అమలు జరుగుతున్న ప్రాంతాలకు బయలుదేరిన హైద్రాబాద్ పాత్రికేయులబృందం

ఆంధ్రలో పత్రికా రచయితల పర్యటన

విజయవాడ, ఫిబ్రవరి 8

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ప్రాజెక్టులను పర్యవేక్షించడంకోసం బయలుదేరిన హైద్రాబాద్ పత్రికారచయితల బృందంవారు నిన్న ఇక్కడకువచ్చారు ఇందులో 10 మంది పత్రికా రచయితలున్నారు.

వారి పేర్లు -

శ్రీయుతులు 1 బి నాగేశ్వరరావు (దక్కన్ క్రానికల్), 2 పి వామనరావు (హిందూ), 3. టి. టి. ఆర్. శర్మ (ఆంధ్రపత్రిక), 4. యస్ రజాలీ (ఎ. యస్ యస్), 5. పి. యస్ ధార్ (నియాఖత్), 6 హస్మీ (రహముగుహాడన్), 7 సి హెచ్ ఆచార్య (గోల్కొండ), 8. ఎ. ఓబా (నవభారత్ టైమ్స్), 9 జి యస్ భరద్వాజ (ఆంధ్రజనత), 10. వి. హనుమంతరావు (విశాలాంధ్ర)

విజయవాడనుంచి మరో నలుగురు విశేషకులు వెళుతున్నారు.

రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను పత్రికా రచయితలు స్వయంగా చూడటం కోసం అప్పుడప్పుడు ఇట్టి సందర్శన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం [illegible] సమాచార - పౌరసంబంధశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ కె. లక్ష్మణశాస్త్రిగారుకూడా ఈ బృందంవెంట పర్యటిస్తున్నారు

ఈ సందర్శన కార్యక్రమం రెండు దశలుగా వుంటుంది.

మొదటిదశలో వారంరోజులపాటు విజయవాడ, విశాఖపట్టణం, అరకు, మాచ్‌కండ్ ప్రాంతాలను సందర్శిస్తారు. ఆ తర్వాత రెండు రోజులు ఆగి, రెండోదశ ప్రారంభించి అయిదురోజులపాటు నాగార్జున సాగర్, శ్రీశైలం, గిద్దలూరు, కర్నూలు, తుంగభద్ర ప్రాజెక్టులను సందర్శిస్తారు

ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక కేంద్రాలు, యాత్రా స్థలాలు, ప్రాజెక్టులు, సమితులు మున్నగువాటిని వీరు సందర్శిస్తారు స్థానికాధికారులు వీరికి కావలసిన సమాచార మంతా ఇచ్చి సహాయపడాలని ప్రభుత్వం ఆదేశించింది ఆంధ్రదేశంలో పత్రికా రచయితలకు ఇటువంటి యాత్రలు ఏర్పాటు చేయడం ఇదే మొదలు

'యు.పి. సరిహద్దుల్లో చైనావారు లేరు'

ఉత్తరప్రదేశ్ శాసనసభలో వెల్లడి

లక్నో, ఫిబ్రవరి 7

ఉత్తరప్రదేశ్‌లోని భారత - టిబెట్టు సరిహద్దులో చైనా ఏజంట్లు టిబెట్టు శరణార్థుల వేషాల్లో తిరుగుతున్నారనే సమాచారం ఏమీ తమకు తెలియదని ఉత్తరప్రదేశ్ హోంశాఖా మంత్రి శ్రీ చరణసింగ్ నేడు శాసనసభప్రశ్నోత్తరాలసమయంలో తెలిపారు

అటువంటి ఏజంట్లు తిరుగుతూన్నట్టయితే వారిని పట్టుకోడానికి ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నదీ వెల్లడించడం ప్రజాక్షేమానికి భంగకరమని ఒక అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానం యిచ్చారు.

సోషలిస్టు పక్ష నాయకుడు శ్రీ రాజనారాయణ మరొక అనుబంధ ప్రశ్నలో "చైనాఏజెంట్లకు కమ్యూనిస్టు పార్టీ సహాయం చేస్తున్నదా?" అని అడిగారు.

అంతకు కమ్యూనిస్టు పక్ష నాయకుడు ఈ ప్రశ్నకు తీవ్రమైన అభ్యంతరాన్ని స్పష్టంగా తెలియజేస్తూ ఒకరాజకీయ పక్షంపై [illegible] ప్రయోగం చేయడంగనుక ఇటువంటి ప్రశ్నలకు అవకాశం యివ్వకూడదని అన్నారు

కాని స్పీకరు ఈ ప్రశ్నకు అనుమతి యిచ్చారు

శ్రీనగర్, బనిహాల్, జమ్మూ మధ్య రోడ్డుపై కొన్నిప్రాంతాల్లో 80 అడుగుల ఎత్తున మంచుపడింది.

ఆంధ్రలో రవీంద్ర జయంతి ఉత్సవాలు

శ్రీ రాధాకృష్ణచే ప్రారంభం

హైద్రాబాద్, ఫిబ్రవరి 7

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న రవీంద్రశతజయంతి ఉత్సవాలకు ఇక్కడ మే 11 వ తేదీన ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారని నేడిక్కడ ప్రదేశ్ ఉత్సవాల కమిటీ వారు ప్రకటించారు

రవీంద్ర శతజయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున జరపడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది

కాంగోపై భద్రతా సంఘంచర్చవాయిదా

విరాసు, ఫిబ్రవరి 7

కాంగో సమస్యపై భద్రతాసంఘం చర్చను వాయిదావేయాలని అధ్యక్షుడు డీన్ పాట్రిక్ చేసిన సూచనను సమావేశం ఆమోదించింది తిరిగి భద్రతాసంఘం శుక్రవారంనాడుగాని అపిమ్మట గాని సమావేశం కావచ్చునని [illegible] కాంగోపై ఒక అంగీకారం కుదరవచ్చుననే వార్తలు ఈ వాయిదాకు కారణమని తెలుస్తున్నది

సమావేశానికి బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ అధ్యక్షత వహించారు

కాంగో సమస్యను పరిష్కరించడానికి విరాసు కార్యదర్శి హామర్షల్డ్ చేసిన ప్రతిపాదనలు,నిర్మాణాత్మకమైనవని ప్రతి ఫలిస్తున్నాయని మొదట మాట్లాడిన లిబియా ప్రతినిధి మొహిద్దీన్ ఫెకిని అన్నారు నిర్బంధంలోఉన్న కాంగో ప్రధాని పాట్రిస్ లుమంబా అతని అనుచరులను తక్షణం విడుదల చేయాలని, కాంగో పార్లమెంటును సమావేశపరచాలని, కర్నల్ మొబుటూ సేనలను నిరాయుధం చేయాలని, కాంగోనుంచి బెల్జియన్లను ఖాళీ చేయించాలని ఆయన కోరారు. కాసబ్లాంకా సమావేశంలో ఆఫ్రికా - ఆసియా రాజ్యాలు చేసిన ప్రతిపాదనలకు హామర్షల్డ్ ప్రకటనలు మరింత బలాన్నిస్తున్నాయని ఫెకిని అన్నారు.

లుమంబాను తక్షణం విడుదల చేసి నిరాటంకంగా ఆయన రాజకీయ కార్యకలాపాలను కొనసాగించు కొనడానికి అనుమతించ వలసిన అవసరముందని తర్వాత మాట్లాడిన యుగోస్లావియా ప్రతినిధి మిసోపావిసెవిక్ అన్నారు

ప్రచ్ఛన్న యుద్ధం విషయంలో కాకలసి విధానం విషయంలో అన్ని ప్రభుత్వాలు అనుసరించే విధానాలను పరీక్షించడానికి కాంగో పరిస్థితి అవకాశాన్ని కల్పించిందని ఆయనఅన్నారు కొన్ని రాజ్యాలు అనుసరిస్తున్న కలసి

(మిగతా 2 వ పేజీలో)

పంచాయతీ అధ్యక్షపదవికీ, సమితి అధ్యక్షపదవికీ సంబంధం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వివరణ

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, ఫిబ్రవరి 7

ఒక గ్రామ పంచాయతీ అధ్యక్షుడే అందుకు సంబంధించిన పంచాయతీ సమితికికూడా అధ్యక్షుడుగా వున్నప్పుడు అతను గ్రామ పంచాయతీకి అధ్యక్షుడుగా వున్నంతకాలమే సమితి అధ్యక్షుడుగా వుంటాడని వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనను చేసింది

ఈ ప్రకటన జనవరి 28 వ తేదీన వెలువడింది

అలా సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన పంచాయతీ అధ్యక్షుడు తనపంచాయతీ అధ్యక్షుని కాలం తన పంచాయతీ సభ్యత్వంతో సమాప్తమైన పక్షంలో అతను సమితి అధ్యక్ష పదవిని కోల్పోతాడు, ఇది ఆ వ్యక్తి పంచాయతీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైనప్పటికీ అలాగే జరుగుతుంది

తెలంగాణాలో ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో గ్రామ పంచాయతీకి తిరిగి అధ్యక్షుడుగా ఎన్నికైన వ్యక్తి సమితికి అధ్యక్షుడుగా కూడ వ్యవహరించగలడని కొందరు భావించసాగారు కాని యిది సరికాదు ఒకసారి అతడు పంచాయతీ అధ్యక్షుడుగా వుండకపోతే అతని సమితి అధ్యక్షపదవి అంతమవుతుంది అతనిని పంచాయతీ అధ్యక్షునిగా తిరిగి ఎన్నుకొన్నప్పటికీ సమితిఅధ్యక్షుడుగా వుండటం దానంతట అదేగా జరిగే పనికాదు, సమితి అధ్యక్షపదవికి తిరిగి ఎన్నిక కావలసివుంటుంది

ప్రకటన సారం

ప్రభుత్వం వెలువరించిన ప్రకటన సారం ఇలావున్నది

"ప్రస్తుతం తెలంగాణాప్రాంతంలో ప్రతి బ్లాకులోనూ పంచాయతీలకు తిరిగి యెన్నికలు జరుగుతున్నాయి ఇంతకు పంచాయతీ సమితికి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న ఒక పంచాయతీ సర్‌పంచ్ తాను ఇంతవరకు పూర్వం సర్‌పంచ్‌గా వున్నందువల్లను, ఆ సమితిలో ఎక్స్-అఫీషియో సభ్యుడైనందువల్లను ఆ సమితి అధ్యక్షుడుగా ఎన్నికైనందున ఇప్పుడు తిరిగి జరిగే యీ ఎన్నికలలో మరొకసారి సర్‌పంచ్‌గా ఎన్నికైనట్లయితే అతడు తన సమితికి అధ్యక్షుడుగానే వ్యవహరిస్తాడా లేక తిరిగి కొత్తగా ఆపదవి ఎన్నికకు నిలబడాలా అనే సందేహం కొందరికి కలిగింది

(తెలంగాణాలో గ్రామపంచాయతీ అధ్యక్షుడిని సర్‌పంచ్ అని పిలుస్తారు)

"ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల చట్టంలోని (8) 1 (ఎ) సెక్షన్ ప్రకారం ఒక పంచాయతీ సర్‌పంచ్ అందు కు సంబంధించిన సమితిలో ఎక్స్ - అఫీషియో సభ్యత్వం కలిగియున్నట్లయితే అతని సమితి సభ్యత్వం అతనికి పంచాయతీ సర్‌పంచ్ పదవి ఉన్నంతకాలం మాత్రమే వుంటుంది. అందుచేతఅతడు పంచ్ స్థానాన్ని కోల్పోయినప్పుడు అతనికి సర్‌పంచ్ స్థానంకూడా పోతుంది (1956 హైద్రాబాద్ గ్రామపంచాయతీ చట్టంలోని 26(8) సెక్షన్‌లో తెలిపిన అంతంతో నిమిత్తం లేకుండా) అతను సర్‌పంచ్ పదవిని కోల్పోయినప్పుడు పంచాయతీ సమితిలోనిఎక్స్‌అఫీషియోసభ్యుడుగాకూడా వుండడు ఆ స్థానానికి తిరిగి సర్‌పంచ్‌గా ఎన్నికైనప్పటికీ అతడు పంచాయతీ సమితి అధ్యక్షుడు కావటానికి తప్పని సరిగాతిరిగి ఎన్నికకు నిలబడాలి

"అదేవిధంగాజిల్లాపరిషత్తులోసభ్యుడైన వ్యక్తి పంచ్‌గాను, సర్ పంచ్‌గాను వుండడం అంతమై తిరిగి కావెంటనే ఆ పదవికి ఎన్నికైనప్పుడు కూడా జిల్లా పరిషత్తులో సభ్యుడు కాజాలడు అతడు ఆజిల్లా పరిషత్తులో సభ్యత్వం పొందడానికి తిరిగి ఎన్నికకు నిలబడాలి

"ఈ వివరణను అందరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లకు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లకు, జిల్లాపరిషత్తుల కార్యదర్శులకు పంపడమైనది"

అనంతపురం ఆర్ట్సు కాలేజీలో సమ్మె

అనంతపురం, ఫిబ్రవరి 7

అనంతపురం ఇంజనీరింగు కళాశాల విద్యార్థులు చేస్తున్న సమ్మెకు సానుభూతిగా ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల విద్యార్థులుకూడా నేడు సమ్మెచేశారు

సమ్మెలోవిద్యార్థులంతా పాల్గొన్నారు

పన్నెండుమందిఇంజనీరింగ్ విద్యార్థులను పరీక్షలకు హాజరుకావడానికి వీల్లేకుండా డిటెయిన్ చేసినందుకు నిరసనగా ఇంజనీరింగు కళాశాల విద్యార్థులు ఈ నెల రెండవ తేదీ నుండి సమ్మెచేస్తున్నారు

గాజీ కుదర్చడానికి జిల్లా కలెక్టరు సంప్రతింపులు జరుపుతున్నట్లు తెలుస్తున్నది

గతరాత్రి ఇంజనీరింగు, ఆర్ట్సు కళాశాలల విద్యార్థులు దివిటీలు పట్టుకొని ఊరేగింపు జరిపారు ఇంజనీరింగు కళాశాల ప్రిన్సిపాల్ చర్యకు నిరసనగా ఇంజనీరింగు కళాశాల హాస్టలు విద్యార్థులు హాస్టలు నుండి వెళ్ళిపోయారు

సమ్మెకు కారణాలను వివరిస్తూ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు కరపత్రం ప్రకటించారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి యల్ రావుగారు విద్యార్థులనుపాన భూతితో గాక, వైరభావంతో చూస్తున్నారని, అతిస్వల్ప నేరాలకు కొందరు విద్యార్థులను లాగడ పోలీసుల కప్పగించారని వారు ఆ కరపత్రంలో వివరించారు

సాంస్కృతికోత్సవాలకు, ఆటల పోటీలకు ఇతర కళాశాలలకు విద్యార్థులను పంపుతూ వారు పరీక్షలకు చదవటానికి తగిన అవకాశం ఇవ్వకుండా, మార్కులు తక్కువ వచ్చాయనే కారణంతో వారిని డిటెయిన్ చేయటం అన్యాయమని వారు కరపత్రంలో తెలియజేశారు.

సంస్కృతభాషాప్రచారానికి ప్రత్యేకోద్యోగి

హైద్రాబాద్, ఫిబ్రవరి 8

ఆంధ్రదేశ్ సమాచార, పౌరసంబంధశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ కె లక్ష్మణశాస్త్రి గారిని సంస్కృతభాషా ప్రచారార్థం ప్రత్యేకోద్యోగిగా విద్యాశాఖకు బదిలీ చేశారు

మృతవీరుల జీవితగాథలు

భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భంలో ప్రచురణకు సన్నాహాలు

విజయవాడ, ఫిబ్రవరి 8

భారత కమ్యూనిస్టు పార్టీ ఆరవ మహాసభ సందర్భంలో ఆంధ్రదేశంలో గత పాతిక సంవత్సరాలుగా ప్రజాతంత్ర, కమ్యూనిస్టు ఉద్యమాల్లో పనిచేస్తూ ఘోర నిర్బంధ విధానానికి గురియై ప్రాణాలొడ్డిన మృతవీరుల జీవితగాథలను సేకరించి ప్రచురించాలని మహాసభ ఆహ్వాన సంఘంవారు,ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి వారూ సంకల్పించారు

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లోని పార్టీ కమిటీలు, కార్యకర్తలు తమ ప్రాంతాల్లో జరిగిన వీరోచిత ఘటనలకు సంబంధించిన వివరాలను, మృతవీరుల జీవితగాథల, వారి ఫోటోలతో సహా సేకరించి మహాసభ ఆహ్వాన సంఘం వారికి మార్చి 5 వ తేదీలోపున పంపించాలని ఆహ్వాన సంఘ కన్వీనర్, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుడూ అయిన శ్రీ కడియాల గోపాలరావుగారు ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యిలా వుంది

"భారతకమ్యూనిస్టుపార్టీ ఆరవ మహాసభ ఏప్రిల్ 7 వ తేదీనుండి పదిరోజుల పాటు విజయవాడలో జరుగనున్న సందర్భములో ఆంధ్రప్రదేశ్‌లో గత 25 సంవత్సరాల కాలములో ప్రజాతంత్ర ఉద్యమాలలోనూ, కమ్యూనిస్టు ఉద్యమంలోనూ పనిచేస్తూ ప్రాణాలొడ్డిన వేలాది కమ్యూనిస్టు యోధుల వీరగాథలన, దివ్య చరిత్రలను ప్రచురించ దలచాము మహాసభలో మృతవీరుల ఫొటో గ్యాలరీ ఏర్పాటుచేయడానికి కూడా నిర్ణయించాము

ఆంధ్రప్రదేశ్‌లో గత 25 సంవత్స

(మిగతా 8 వ పేజీలో)

ఐక్యఅరబ్ రిపబ్లిక్ విమాన దళాధిపతి రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఐక్య అరబ్ రిపబ్లిక్ విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ శ్రీ ఎమ్ ఇంజనీర్ శ్రీమతి ఇంజనీరు తదితరులు స్వాగతం యిచ్చారు.

ఢిల్లీ క్రికెట్ టెస్టు

భారత జట్టుచే 117 పరుగులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

పాకిస్తాన్ జట్టుతో ఇక్కడ నేడు ప్రారంభమైన క్రికెట్టు టెస్టు పోటీలో టీ విరామసమయానికి ఒకవిక్కెట్టు నష్టానికి భారతజట్టు పరుగులు 117 చేసింది

ఇది అఖరు టెస్టుపోటీ ఇంతకు ముందు జరిగిన కాలంగు టెస్టు పోటీలు డ్రాగా అంతమయ్యాయి

పాకిస్తాన్‌పై భారత జట్టు టాస్ గెలుచుకొని బ్యాటింగ్ చేయడానికి నిర్ణయించుకొన్నది టాస్‌ను గెలుచుకొనలేకపోవడం పాకిస్తాన్‌కు యిదే ప్రథమం. ఇప్పటివరకూపదమూడుసార్లు వరుసగా టాస్‌ను పాకిస్తాన్ గెలుచుకుంటూనే వున్నది. కాని తమసారి భారతజట్టుకి పైచేతికి గండికొట్టింది.

ఆటస్థలం తడిసివుండడంమూలంగా ఒక గంట ఆలస్యంగా ఆట ప్రారంభమైంది.

భారతజట్టు తరఫున మూర్తి కంట్రాక్టర్‌గారలు బ్యాటింగ్ చేస్తున్నారు

భారతజట్టు పేర్లు: కంట్రాక్టర్ (కెప్టెన్) జయసింహ, మూర్తి, మంజ్రేకర్, ఉమ్రిగర్, బోర్డే, మిల్టాన్‌కింగ్, నాడ్‌కర్ణి, దేశాయ్, కుందేరాన్, కూపర్, సర్దేశాయ్.

పతి ఎయిర్ మార్షల్ సిద్దికీ సతీ సమేతంగా నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చారు

విమానాశ్రయంలో వీరికి భారత విమానదళాధిపతి ఎయిర్ మార్షల్ శ్రీ ఎమ్ ఇంజనీర్ శ్రీమతి ఇంజనీరు తదితరులు స్వాగతం యిచ్చారు.

శార్వరినామ సంవత్సర
మాఘ బ॥ నవమి తె 3 34
అనూరాధ తె 4-59

విశాలాంధ్ర

గురువారం 9-2-61

సాంకేతిక నైపుణ్యం

శాస్త్రవిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యం ఉరకలు వేస్తూ ముందుకుసాగుతున్న యుగంలో మనం జీవిస్తున్నాం మానవ శ్రమను తగ్గించి, సాంకేతిక సామర్థ్యాన్ని పెంచి, ఉత్పత్తిని అధికతరం చేయడాని కవసరమైన విజ్ఞానం నేడు అపారంగావుంది భారతదేశంలోని కార్మికులు, నిపుణులు, ఈ విజ్ఞానాన్ని సంపాదించివలసిన అవశ్యకత ఎంతగానో ఉంది ఈ విషయంలో ఇతరదేశాలతో పోటీపడాలని ఆ పోటీలో నెగ్గాలని ఆకాంక్షను కలిగించటమూ అవసరమే

కనుకనే కార్మికులకు ఉత్పత్తి నైపుణ్యంలోను, ప్రమాద రక్షణలోను శిక్షణఇచ్చే సంస్థఒకటి హైద్రాబాద్‌లో ఏర్పడటం ముదావహం ఈ కేంద్రం భవనానికి శంకుస్థాపన చేస్తూ, కార్మికులకు ఉద్యోగులకు పరిశ్రమల నిర్వహణలో ఈ సంస్థ తరిఫీదు నిస్తుందని పరిశ్రమలలో జరిగే ప్రమాదాలనుండి రక్షణపొందే పద్ధతులను నేర్పుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు

ఫ్యాక్టరీల్లోను, పరిశ్రమల్లోను ముఖ్యంగా గనులలోను కార్మికులు తీవ్ర ప్రమాదాలకు గురి అవ్వటూ ఉంటారు తరచు అవి ప్రాణాపాయం కలిగించేవిగా ఉంటున్నాయి ఇట్టి ప్రమాదాలు జరగటానికి ఒక ముఖ్య కారణం ఉంది ఫ్యాక్టరీ చట్టాల ననుసరించి యజమానులు, సిద్ధంగా ఉంచవలసినప్రాథమికరక్షణలను కూడా పెక్కుసందర్భాలలో యజమానులు ఏర్పరచటంలేదు గూడూరు మైకా గనులలో ఇట్టి ప్రమాదాలు జరగటం పరిపాటి అంది మైకా పరిశ్రమలో పనిచేసే వారికి సంభవించే సిలికాసిస్ వాధి వలన కూడా కార్మికుల ఆరోగ్యానికి తీవ్రనష్టం కలుగుతున్నది

ప్రమాద రక్షణఏర్పాట్లు యజమానులు చేయని పక్షంలో ఆ ఏర్పాట్ల వినియోగంలో కార్మికులు తరిఫీదుపొంది మాత్రం ఏమిప్రయోజనం ఉంటుంది

కనుక అన్ని ఫ్యాక్టరీలలోను, ముఖ్యంగా గనులలోను ప్రమాద రక్షణ ఏర్పాట్లు ప్రాథమికచికిత్సా వసతులు, తప్పనిసరిగా యజమానులు ఏర్పరచేటట్లు చూడటం ప్రధాన కర్తవ్యం ఈ విషయంలో ప్రభుత్వం ఇంతవరకూ ఎక్కువగా వైఫల్యాన్ని పొందుతున్నది ఏదో సాకుతో ఫ్యాక్టరీ ఇనస్పెక్టర్ల సూచనలను, యజమానులు అమలు జరపకుండా వాయిదా వేయటమే మామూలైంది

తన నైపుణ్యాన్ని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవాలని, ప్రతి కార్మికుడికీ ఉద్యోగికీ సహజంగానే ఆకాంక్ష ఉంటుంది అందుకవసరమైన తరిఫీదు పొందటానికి వారు సిద్ధపడతారుకూడా అంతే కాదునైపుణ్యం పెరిగిన ఫలితంగా జరిగే అధికోత్పత్తిలో తమకు న్యాయమైన వాటా వేతన రూపంలో తిరిగి లభించాలని కార్మికులు వాంఛించటంసహజం కనకృషిఫలితం ఎవరో కొందరు పెట్టుబడిదారులు లాభాలు పెంచటానికి కాక, మొత్తం దేశప్రజల సంపదను పెంపుచేయటానికి వినియోగపడుతున్నదనే నమ్మకం కార్మికులకు కలగాలి

పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థలో ఈ రెండూ జరగవు కొందరి కార్మికుల నైపుణ్యాన్ని పెంచి వారిచే హెచ్చు పనిచేయించి మిగతా కార్మికులను పనినుండి తొలగించేందుకే రేషనలైజేషన్ పద్ధతిని పెట్టుబడిదారులు వినియోగించుకుంటూ ఉంటారు

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు ఆటంకం

భూసంస్కరణలు గట్టిగా అమలు జరపకపోవడమేనని రిజర్వుబ్యాంకు సమీక్ష

(ఐ పి ఎ విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

భూసంస్కరణలు గట్టిగా అమలు జరపకపోవడం, ఆహార ధాన్యాల ఉత్పత్తికి చెందిన ప్రభుత్వశాఖల్లో సమన్వయం లేకపోవడం, జిల్లా, అంతకంటె తక్కువస్థాయిల్లో సక్రమమైన ప్రణాళికా బద్ధ కార్యక్రమం లేకపోవడం దేశంలో వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి అటంకాలుగా తయారయ్యాయనీ మొత్తంమీద సమాజాభివృద్ధి కార్యక్రమంద్వారా అభివృద్ధి అలస్యంగా జరుగుతున్నదని రిజర్వుబ్యాంకు కమిటీ చేసిన ఒకటి సమీక్షలో తెలియవచ్చింది

కార్యక్రమాలు ప్రజలను బాగా ఆకర్షించలేక పోతున్నాయనీ వ్యవసాయరంగంలో సాంకేతిక సహాయం తక్కువగా వున్నదనీ, సహకార సంఘాలద్వారా యిప్పటివరకూ ధనికులే ఎక్కువప్రయోజనాలను పొందారనికూడా సమీక్ష తెలియజేస్తున్నది

ఆహారధాన్యాల ఉత్పత్తి పరిశీలనా సంఘమని ఈ సంఘం పిలువబడుతున్నది దేశం మొత్తంమీద ఎనిమిది జిల్లాల్లో సంఘం దర్యాప్తు జరిపింది

పరిశీలనా సంఘం చేసిన సమీక్షలో యిలా వున్నది

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి అనువైన వ్యవసాయ వ్యవస్థ చాల అవసరం కౌలుదార్లకు రక్షణ, కౌలును క్రమబద్ధం చేయడం,లోపాలు సాగుచేసే భూములను కౌలుదార్లకు కొనక్కునే హక్కు, భూతగరులైన పరిమితులు విధించేటంటి భూసంస్కరణలు అనేక రాష్ట్రాల్లో సక్రమంగా జరుగుతున్నదని అలాంటి పరిస్థితుల్లో నవీన వ్యవసాయ పద్ధతులు ప్రవేశ పెట్టడంలోగాని, భూమిని ఎక్కువ సారవంతం చేసి పనులు నిర్వహించడంలోగాని, కౌలుదార్లు యొక్కువ ఆసక్తిచూపడం లేదు

భూమిని యెక్కువ సారవంతం చేసేందుకుగాను వ్యవసాయంపై పన్నులు విధించే పద్ధతులో మార్పు రావాలి సత్వరంగా ఆర్థిక వసతులు కల్పించే ఏర్పాట్లు, అనువైన ధరల విధానం కూడ నిర్ణయించాలి

జిల్లా ప్రణాళికల్లో తాలూకాలకు, బ్లాకులకు, గ్రామాలకు సంబంధించిన కోటాలను యాంత్రికంగా విభజించడం మాత్రమే జరిగింది స్థానికంగా వున్న సదుపాయాలు, వ్యవసాయ సమస్యలను గురించి ఈ ప్రణాళికల్లో ప్రస్తావన జరగలేదు అసలు వాటిపైనే వ్యవసాయ ఉత్పత్తి పెంపుదల ఆధారపడి వున్నది

తయారుచేసిన అనేక ఉత్పత్తి కార్యక్రమాలను సక్రమంగా అసలు జరపలేకు కొన్ని సందర్భాల్లో వాటిని వినియోగించుకోలేదు చిన్నకాల్వల త్రవ్వకం పూర్తికానందువల్ల, సాగు పద్ధతుల్లో సాంకేతిక సలహాలు యివ్వనందున వున్నటువంటి నీటి పారుదల వసతులను సరిగా వినియోగించుకోలేదు

గొట్టపు బావులకు స్థల నిర్ణయం చేయడంలో రాజకీయ ఒత్తిడి కొన్ని సందర్భాల్లోపనిచేసింది అలాంటిచోట రాజకీయ కార్యకర్తమాత్రమే ప్రయోజనం పొందగలిగాడు ఆ రకమైన పద్ధతి అనుసరించిన ఒక ప్రదేశంలో మొత్తం నీటి పారుదల కాలవలపై చోట సాలుగు శాతం భూమిలోమాత్రమే నీటి సౌకర్యం లభించింది

రసాయన, తదితర ఎరువుల పథకాలు, మేలురకపు విత్తనాలు,అందించే పథకాలు ఉత్పత్తి పెంపకంలో తగినంత ప్రభావాన్ని కలిగించ లేకపోయాయి

ఎటి ఐ విలేకరి ఇలా తెలియజేస్తున్నారు

జాతీయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చాల ఆలస్యంగా జరుగుతున్నదని భారత రిజర్వుబ్యాంకు చేసిన సమీక్షలో తెలియజేసింది అయితే అభివృద్ధి మాత్రం సరియైన మార్గాల్లోనే జరుగుతున్నదని నిపుణ తెలియజేసింది

గ్రామ ప్రజలపైన, ఆర్థిక వ్యవస్థపైన, సమాజాభివృద్ధి కార్యకలాపాలు ఎలాంటి ప్రభావం కలుగజేస్తున్నాయనేఅంశంపై రిజర్వుబ్యాంకుకు చెందిన ఆర్థిక శాఖలోని ప్రణాళికా, అభివృద్ధి డివిజన్ పరిశీలన జరిపింది

పరిశీలన ద్వారా తయారుచేసిన నివేదికలో యింకా యిలా వుంది అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాశక్తిని నమరించడంలోసమాజాభివృద్ధి కార్యక్రమం కొన్నిచోట్ల విజయవంతమైంది ప్రజల వైఖరిమార్చడం, వారిని చురుకుగా తయారుచేయడం చాలా కష్టమైనపని చాలాకాలం పడుతుంది అభివృద్ధిని త్వరితగతిని జరిపించటానికి మనుష్య బలం, ఆర్థికబలం తగినంతగాలేదు

ఐ.టి.ఐ. విలేకరి ఇలా తెలియజేస్తున్నారు

జాతీయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చాల ఆలస్యంగా జరుగుతున్నదని భారత రిజర్వుబ్యాంకు చేసిన సమీక్షలో తెలియజేసింది అయితే అభివృద్ధి మాత్రం సరియైన మార్గాల్లోనే జరుగుతున్నదని నిపుణ తెలియజేసింది

గ్రామ ప్రజలపైన, ఆర్థిక వ్యవస్థపైన, సమాజాభివృద్ధి కార్యకలాపాలు ఎలాంటి ప్రభావం కలుగజేస్తున్నాయనేఅంశంపై రిజర్వుబ్యాంకుకు చెందిన ఆర్థిక శాఖలోని ప్రణాళికా, అభివృద్ధి డివిజన్ పరిశీలన జరిపింది

పరిశీలన ద్వారా తయారుచేసిన నివేదికలో యింకా యిలా వుంది అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాశక్తిని సమరించడంలోసమాజాభివృద్ధి కార్యక్రమం కొన్నిచోట్ల విజయవంతమైంది ప్రజల వైఖరిమార్చడం, వారిని చురుకుగా తయారుచేయడం చాలా కష్టమైనపని చాలాకాలం పడుతుంది అభివృద్ధిని త్వరితగతిని జరిపించటానికి మనుష్య బలం, ఆర్థికబలం తగినంతగాలేదు

ఆంధ్రతీరాన్ధ్రాన్ని కొన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టినందువల్ల తి అభివృద్ధినితాలే నిర్వహించుకోవాలన్న అభిప్రాయం ప్రజల్లో కలుగ నారంభించింది

మొదటి ప్రణాళిక కాలంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలపై హెచ్చించిన ధనంలో 84 9 శాతం ప్రజలు భరించారు 1956-57 సంవత్సరం ప్రజల కోటా 40 8శాతానికి పెరిగింది కాని ఆ తర్వాత ప్రజలు సహకరించడం తగ్గిపోయింది 1959-60 మొదటి ఆర్థిక సంవత్సరంలో ప్రజలకోటా 28 4 శాతానికి పడిపోయింది

గ్రామీణప్రజల్లో అసంతృప్తి

ప్రజలు భరించ వలసిన ధనాన్ని ఎక్కువగా అంచనా వేయడంకూడాజరుగుతున్నది ఏమైనా ఈ కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించలేకపోతున్నాయి

ప్రజా కార్యక్రమాల్లో కొండ తెగలకు చెందిన ప్రజలు బాగా పాల్గొన్నారు

ఏకార్యక్రమనిర్వహణకైనా ప్రజలు కోరిన కనీసపు మొత్తం భరిస్తేనే ప్రభుత్వం తనవంతు మొత్తం యివ్వడానికి సిద్ధంగా వున్నది కనీసపు మొత్తం ప్రజలు భరించాలనే మరతు గ్రామప్రజల్లో యిటీవల అసంతృప్తిని కలిగించింది పట్టణ ప్రజల ఎంతో మొత్తం భరించకపోయినా ప్రభుత్వం సహాయం చేస్తున్నది కాని గ్రామాల పట్ల ఈ విషయంలో వివక్ష చూపుతున్నటు గ్రామప్రజలు భావిస్తున్నారు

వివిధ వర్గాలకుచెందినప్రజలు వివిధ రకాలుగా కార్యక్రమాల్లోభాగస్వాములౌతున్నారు బాగా డబ్బున్నవారు కార్యక్రమాల్లోఅందరికంటెకక్కువగా పాల్గొంటున్నారు వాళ్లు చేసేపనైనా ధన రూపంలోనే వుంటున్నది కాని దేహశ్రమద్వారాకాదు

స్వంతంగా ప్రజలు పథకాలను తయారు చేసుకొని అలు జరుపుకోడానికి సిద్ధంకావడంలేదు

పన్నులను పెంచుకొని, ప్రజా సౌకర్యాలను కలుగజేయ వలసిన అవసరాన్ని గురించి పంచాయితీలకు నచ్చజెప్పాలి

ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడంలో వెనకబడి వున్నందువల్ల ప్రజల్లో నిస్పృహ కలుగుతున్నది

ప్రణాళికను అధికారులు నిర్వహిస్తున్నారేగాని ఆ నధికారులు ఏమీ చేయడంలేదు ఇందులో విద్యావంతులు x, ధనికులు పాల్గొంటున్నారు

కార్యకలాపాలన్నీ నిర్వహించడానికి అవసరమైన, ఆ చదువుకున్నవారు నాయకత్వం వహించడం సమన్వయంగా తయారైంది కార్యక్రమ నిర్వహణలో జరిగే పొరపాట్లను సవరించుకోడానికి కేవలం సూచన లివ్వడమేగాక అందులో పనిచేసేవారికి అధ్యయనం, శిక్షణ యివ్వడం అవసరం

గ్రామ అవసరాలు, కోర్కెలు చాలవుంది అధికారులకు తెలియవు కొన్ని రాష్ట్రాల్లో ఇరవైఐదు శాతం ఉద్యోగులు అసమర్థులుగా తేలిపోయారు సమర్థులైన అధికారులను ప్రభుత్వం నియమించాలి ఉపాధ్యాయుల సహకారాన్ని పొందడం కూడా అవసరం

కార్యక్రమాల అభివృద్ధి తృప్తికరంగా అనేక రంగాల్లో జరగడంలేదు

వ్యవసాయ రంగంలో సాంకేతిక సహాయం తక్కువగా వున్నది

సహకార సంఘాలద్వారా యిప్పటివరకు ధనికులే ఎక్కువ ప్రయోజనాలు పొందారు

ఖాదీ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది కాని తక్కిన చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు

సమాజాభివృద్ధి కార్యక్రమం 1952 అక్టోబరు నెలలో ప్రారంభించబడింది 1959 కల్లా 75 శాతం గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమం వర్తించుచున్నది 1963 నాటికల్లా మొత్తం గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమాలు వర్తించుతాయి ఈ కార్యక్రమంపై 1959 సెప్టెంబరు నెలకల్లా 156కోట్ల, 97 లక్షలు ఖర్చుపెట్టబడింది

యిందులో ప్రజలు చెల్లించిన కోటా 79 కోట్ల, 78 లక్షల రూపాయలు "

కాంగో సమస్యపై అమెరికా పథకం

సోవియట్ ప్రతినిధి జోరిన్ సుముఖత వెల్లడించినట్లు వార్త

బి రా స, ఫిబ్రవరి 7

కాంగో సమస్య పరిష్కారానికి నాలుగు దశలుగల ఒక పథకాన్ని బి రా స లో అమెరికా ప్రతినిధి అడిలై స్టీవెన్‌సన్ నేడు సోవియట్ ప్రతినిధి వాలెరియన్‌జోరిన్‌కు సూచించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి ఈ పథకానికి జోరిన్ సుముఖత కనపరచినట్లు తెలుస్తున్నది

1 కాంగోలోని అన్ని సాయుధ సైన్యాలను నిరాయుధం చేయడం, 4 కాంగో పార్లమెంటును సమావేశపరచడం, 8 నిష్పక్షంలోఉన్న కాంగో ప్రధాని పాట్రిస్ లుమంబా తదితర రాజకీయనాయకులను విడుదలచేయడం, 4 కాంగో నుంచి బెల్జియం సేనలను ఉపసంహరించడం ఈ నాలుగు చర్యలను అదే బలప్రయోగంలో తీసుకోవాలని స్టీవెన్‌సన్ సూచించినట్లు తెలుస్తున్నది

సాయుధసైన్యాల నిరాయుధీకరణపై, దానిని సాధించే పద్ధతులపై కేంద్రీకరిస్తూ, ఈ పథకంపై స్టీవెన్‌సన్, జోరిన్ సుదీర్ఘమైన సంభాషణలు జరిపినట్లు, జోరిన్ ఈ పథకానికి సుముఖత కనబరచినట్లు అభిజ్ఞవర్గాల వారు చెప్పారు ఈ సంభాషణలపట్ల స్టీవెన్‌సన్ సంతృప్తిని వెల్లడించినట్లు తెలుస్తున్నది

కాంజాఇన్వాడే న్యూయార్కువచ్చారు

అంటోనీ గిజెంగా స్టాన్లీవిల్లీలో ఏర్పరచిన చట్టబద్ధమైన కాంగోకేంద్ర ప్రభుత్వాన్ని మేముబలపరుస్తున్నాము ముఖ్యంగా బెల్జియంపై ఆ ప్రభుత్వం చేసిన ఆరోపణలను మేము బలపరుస్తున్నామని చెల్లీ అన్నారు

భద్రతా సంఘంనుంచి తాను కోరుతున్న ఆదేశం వివరాలను తెలుపవలసిందిగా హామర్షిల్డును చెల్లి అడిగారు ప్రధానకార్యదర్శికి తగిన ఆదేశమివ్వాలని, ఆయన దానిని పూర్తిగా అమలు చేయాలని అన్నారు

క్రింది కర్తవ్యాలను నిర్వహించాలని హామర్షిల్డుకు ఆదేశమివ్వాలని ఆయన అన్నారు బెల్జియం పౌరులను యితర వలస రాజ్యాల పౌరులను ఉపసంహరించడంద్వారాను,కాంగోవిద్రోహులు పోంజే, కాలోంజీ, మొబుటూలు కిరాయి సైనికులను సరుకూర్చు కొనడానికి రహస్య మార్గాలద్వారా అందుతున్న డబ్బును నిలిపివేయడం ద్వారాను కాంగోలో వివిక్షితో క్యాన్సి అంతం చేయాలి కాంగోలో చట్టపరమైన సెలకొల్పడం కోసం లుమంబాను చట్టవిరుద్ధంగా నిర్బంధింపబడిన ఇతర రాజకీయనాయకులను తక్షణం విడుదల చేయాలి చట్టబద్ధ ప్రభుత్వం, పార్లమెంటు తమ పదుల నిర్వహణను ప్రారంభించడానికి రక్షణ కల్పించాలి జాతీయ సాయుధ సైన్యాన్ని, కాంగో సైన్యం పునర్వ్యవస్థీకరణను సాధించడానికి ఈ సంస్థలకు బిరాస సహాయం చేయాలి ఈ కర్తవ్యాలను హామర్షిల్డ్ నెరవేర్చాలని చెల్లి అన్నారు

లుమంబా ప్రాణానికి హామర్షిల్డ్, బెల్జియంరాజుబౌడోవిన్ వ్యక్తిగతంగా బాధ్యులుగా తాలు పరిగణిస్తామని ఆయన అన్నారు

కాంగో సంక్షోభాన్ని పరిష్కరించడానికి అగ్రరాజ్యాలు కొత్త ప్రయత్నం చేయాలని, విదేశీ జోక్యాన్ని అంతం చేయడానికి అవి తన పలుకుబడిని వినియోగించాలని, కాంగోలో తాము జోక్యం కల్పించుకోమనే వాగ్దానాన్ని అవి పునరుద్ఘాటించాలని ఇండోనీషియా ప్రతినిధి సుకార్నో వీర్యోప్రసాతో కోరారు

కసవూబూకు సాయం చేయాలని ఫ్రాన్సు వాదన

కాంగో చట్టబద్ధ అధికారులకు, ముఖ్యంగా అధ్యక్షుడు కసవూబూకు బిరాస సర్వరకంతమైన సహాయం చేయాలని ఫ్రెంచి ప్రతినిధి ఆర్నాండ్ బెరార్డ్ అన్నారు. కాంగోలోని ఆరు రాష్ట్రాలలోను తన అధికారాన్ని అమలుచేయగల సమర్థమైన కేంద్ర ప్రభుత్వం ఏర్పడి వుండు, కాంగో "జాతీయ సైన్యం" శాంతి భద్రతలను కాపాడగల స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే కాంగో దుర్గతులు తొలగగలని ఆయన అన్నారు.

"మా జీ ప్రధాని"గా కాక, మామూలు వ్యక్తిగా లుమంబాకు మానవ ప్రాథమిక సత్వాలను కలుగజేయాలని అన్నారు లుమంబాను హింసించినందుకు ఫ్రెంచి ప్రతినిధివర్గం విచారించిందని, ఖండించిందని ఆయన అన్నారు కానీ లుమంబా అనుచరులు కిరియంటేల్, కిపూ రాష్ట్రాల్లో జరిపిన దౌర్జన్యంపట్ల మాం వహిస్తున్నందుకు ఆయన ఆశ్చర్యం ప్రకటించారు

"అధ్యక్షుడు కసవూబూ అధికారాన్ని, రాజకీయ భాధ్యతను బిరాస అధికారయుతంగా గుర్తించింది కాంగో సమైక్యతను పునఃస్థాపించడానికి లుమంబాను విడుదల చేయాలని మరతు పిడుతున్నవారు కాంగో అంతర్గత వ్యవహారాలలో జోక్యం కల్పించుకొంటున్నారు రాజకీయ నాయకులకు సహాయం యివ్వడమనే పాకుతో కొన్ని రాజ్యాలు తమ రాజకీయ ప్రతిపాదనలను భద్రతాసంఘం చేత ఆమోదింప చేయడానికి హక్కుచేయు దేశాన్ని మామూలుగా పరిపాలించడానికి తమకుతోడ్పడేవారి సందర్భిని విస్తరించడానికి ప్రస్తుతం అధికారం నిర్వహిస్తున్న కాంగో అధికారులకు సహాయం అందజేయబడగలదని ఆశిస్తున్నాను" అని బెరార్డ్ అన్నారు

ఈక్వెడార్, భారతదేశం, విస్కాన్సిన్ రిపబ్లిక్, కసవూబూ ప్రతినిధులు కూడా మాట్లాడారు

లుమంబా ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారన జోరిన్ హెచ్చరిక

భద్రతాసంఘం వచ్చే శుక్రవారం నాడు కాని, సోమవారం నాడు కాని సమావేశం కావాలని అధ్యక్షుడు పాట్రిక్ డీన్ సూచించాడు సోవియట్ ప్రతినిధి వాలెరియన్ జోరిన్ శుక్రవారం నాడు సమావేశం కావడానికితాము అనుకూలమని చెప్పారు

బెల్జియం వలసదారుల చేతుల్లో బందీగా ఉన్న కాంగో ప్రధాని లుమంబా ఎదుర్కొంటున్న ప్రమాదాలను గూర్చి జోరిన్ నొక్కి చెప్పారు పరిస్థితిని చక్కదిద్దడానికి తక్షణం చర్యలనుతీసుకోవలసిన అవసరముందని ఆయన అన్నారు

బెల్జియన్ల నిర్బంధంలో లుమంబా ఉన్నారని జోరిన్ చేసిన ప్రకటనకు సమాధానం చెప్పే హక్కు తనకు ఉన్నదని అంటూ బెల్జియం ప్రతినిధి వాల్టర్ లోరిడన్ లుమంబా పూర్తిగా కాంగో అధికారుల అజమాయిషీలో ఉన్నారనిచెప్పారు

లుమంబాపై బెల్జియంఆజమాయిషీ లేదని, లోరిడన్ నిరాకరించడం తనకు ఆశ్చర్యం కల్గించలేదని జోరిన్ అన్నారు కానీ షాంబే ఆధ్వర్యంలో ఉన్న కాటంగాలో బందీగా ఉన్న లుమంబా కాంగో అధికారుల పూర్తి అజమాయిషీలో ఉన్నారని లోరిడన్ ధీమాగా చెప్పడం తనకు అర్థం కావడంలేదని జోరిన్ అనేసరికి అందరూ నవ్వారు

ఈ వాదన జరిగిన అంతరం సమావేశం వాయిదా పడింది.

శ్రీ దయాళ్ పట్లు వైఖరిని మార్చుకోవాలి

కసవూబూకు హామర్షిల్డ్ హెచ్చరిక

లియోపోల్డ్‌విల్లీ, ఫిబ్రవరి 7

కాంగోలో బిరాసకార్యనిర్వాహణ పట్లు అధ్యక్షుడు కసవూబూ తీవ్రవ్యతిరేకతను మార్చుకోకపోతే ఆయనతో బిరాస సహకరించడం సాధ్యం కాకపోవచ్చునని ప్రధాన కార్యదర్శి హామర్షిల్డ్ ఒక లేఖలో హెచ్చరించారు హామర్షిల్డ్ ఎన్నడూ పాడెంతీవ్రమైన ఎదజాలాన్ని ఈ లేఖలో వాడారు

కాంగోలో తన ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్‌ను వెనక్కు రప్పించాలని కసవూబూ బ్రాసీవిల్లే డివ ఉత్తరానికి జవాబిస్తూ హామర్షిల్డ్ చేశారు బిరాస కాంగోలో జరుపుతున్న కార్యకలాపాలతో సహకరిస్తానని కసవూబూ చేసిన వాగ్దానం, శ్రీ దయాళ్ పట్లు ఆయన అవలంభిస్తున్న వైఖరి పరస్పర విరుద్ధంగా ఉన్నాయని హామర్షిల్డ్ తన లేఖలో పేర్కొన్నారు

బిరాస ఆదేశాలను మాత్రమే శ్రీ దయాళ్ అమలు జరుపుతున్నారని, ఆయన తన విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారని హామర్షిల్డ్ పునరుద్ఘాటించారు

కాంగోలో త్వరత్వరగా క్షీణిస్తున్న పరిస్థితిని ఎదుర్కొనడానికి బిరాస అధికారులకు విస్తృతమైన ఆదేశాన్ని భద్రతాసంఘం యివ్వగలదని ఇక్కడి బిరాస అధికారులు ఆశిస్తున్నారు

భద్రతా సంఘం

(1 వ పేజీ తరువాయి)

విధానాలను అవి చేసే అస్పష్టమైన పలుస వ్యతిరేక ప్రకటనలు పెంపుపుచ్చాలనని ఆయన పేర్కొన్నారు

'కాసబ్లాంకా తీర్మానాన్ని ఆమోదించాలి'

గినీ ప్రతినిధి డైయాలో టెల్లి మాట్లాడుతూ కాసబ్లాంకా సమావేశం కాంగోపై చేసిన తీర్మానాన్ని బిరాస అమలు చేయాలని కోరారు బిరాస ఆ విధంగా అమలుచేయని పక్షంలో కాసబ్లాంకా సమావేశంలో పాల్గొన్న దేశాలు స్వతంత్రంగా చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు ఈ తీవ్రమైన చర్యకు ఈ రాజ్యాలను నెట్టిన బాధ్యత వహించడానికి ఎవరు సుముఖంగాఉన్నారని ఆయనప్రశ్నించారు

అల్జీరియా ప్రజలను హింసించిన ఫ్రెంచిజనరల్ కోర్ట్ ట్రంక్విసూర్‌ను పోంబే తన సేలకు ఆతిథిగా ఆహ్వానించడం కాటంగా ప్రజలను అణచివేయడానికేనని ఆయన విమర్శించారు

కాంగోలో చట్టవిరుద్ధమైన ప్రభుత్వాన్ని గుర్తించటంద్వారా బిరాస హామర్షిల్డ్ ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దవలసిందిగా కెన్నెడీ ప్రభుత్వానికి స్టాన్లీవిల్లీలోని కాంగో చట్టబద్ధ ప్రభుత్వం జనవరి 31న చేసిన విజ్ఞప్తిని టెల్లి చదివి వినిపించారు

లుమంబా ప్రభుత్వం నియమించిన జోసఫ్ కాంజా బిరాసలో కాంగో ఏకైక ప్రతినిధి అని స్టాన్లీవిల్లీ ప్రభుత్వం చేసిన ప్రకటనను టెల్లి పేర్కొన్నారు

'జాతివివక్ష సాగితే రక్తపాతం తథ్యం'

ఈవిధానాన్ని మానవజాతి సహించరాదని ఆఫ్రికాకాంగ్రెసు ప్రతినిధి హెచ్చరిక

మద్రాసు, ఫిబ్రవరి 7

దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతి విద్వేష విధానాన్ని అనుసరించేందుకు ఇంకా అనుమతిస్తే, అవిధానంపట్ల ప్రపంచ ప్రజానీకం ఉదాసీనతవహిస్తే అది మరొక అల్జీరియాగా తయారై, అంతకంటే యెక్కువ రక్తపాతం జరుగుతుందని పాన్ ఆఫ్రికా కాంగ్రెసు ప్రతినిధి మాహే నేడు హెచ్చరించారు

తనకు, తదితర దక్షిణ ఆఫ్రికా కాంగ్రెసు, ఆఫ్రికా జాతీయకాంగ్రెసు ప్రతినిధుల గౌరవార్థం తమిళనాడు కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ మాహే యిలా అన్నారు

"దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని యెదుర్కొనే పైనికశక్తి అక్కడి రంగు జాతులవారికిలేదు అందువల్ల తనపై దారుణ హింసలుపెట్టే ప్రభుత్వంపై అహింసాపోరాటమే రంగు జాతులవారు చేస్తున్నారు కాని దారుణ చర్యలు ఇంకా కొనసాగితే హింసా పద్ధతుల్లోకూడా పోరాటం సాగించవలసిన అవసరాన్ని వారు గుర్తించవలసివస్తుంది"

దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా ప్రపంచశక్తులన్నీ కలిసితేనే రక్తి ప్రవాహాన్ని ఆపలేకుంది

నిర్బంధశక్తులకు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా రంగుజాతుల ప్రజలు సుదీర్ఘ పోరాటం సాగిస్తున్నారు ఆదేశ పరిస్థితి నానాటికి అధ్వాన్నమౌతున్నది

పోండోలాండ్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించబడింది అందువల్ల ఆ దేశానికి తక్కిన ప్రపంచంతో సంబంధాలు లేకుండాపోయాయి అయితే ఈ చర్య అక్కడున్న ఆఫ్రికా ప్రజల పరిస్థితి మెరుగు పర్చజాలదు దక్షిణాఫ్రికాలో తెల్లవాడి పాలనకనుసాగించడానికేయు యోగపడుతుంది అత్యవసర పరిస్థితి ప్రకటించడం ద్వారా కాలగుచేల ఏడు వందల మందిని అరెస్టుచేశారు ఇరవై మంది ప్రాణాలుతీశారు

దక్షిణాఫ్రికా ప్రజలు ఎన్నడూ కీలు వంచక పాల నిర్బంధాలకు తమ ప్రాథమిక హక్కులకోసం పోరాటం సాగిస్తూనే వుంటారు దక్షిణాఫ్రికా న్యాయబద్ధంగా ఎవరికి వెందాలో వారికి దక్కేంతవరకు పోరాటం సాగిస్తారు.

వ్యాఖ్యలు-విమర్శలు

"అమ్మా! అన్నం" అన్నాడు కుర్రాడు

"బండలేదు నాయనా!" అన్నది తల్లి.

"ఎందుకనమ్మా?"

"పోయిలోకి బొగ్గులేదురా"

"బొగ్గెందుకు లేదు?"

"బొగ్గుబిళ్లలు గుట్టలుగాపడివున్నందున నాన్నకు పనిపోయింది డబ్బులేదు కొనేందుకు" అన్నది తల్లి సంక్షోభం రోజుల్లో ఇంగ్లండులో గని కార్మికుడికుటుంబ అవస్థలను గురించి ఒక ఆర్థిక వేత్త వర్ణించిన తీరు అది పెట్టుబడిదారీ విధానంలో ప్రబలే అరాచకత్వానికి ఆదర్శ నగ్నచిత్రం

నేడు దేశంలో మళ్లెదుర్కొన్న బొగ్గు కొరత, వ్యాగన్లకొరత యీ అరాచకత్వాన్నే సూచిస్తున్నాయి

గనులవద్ద నేడు బొగ్గు గుట్టలుగా పడివుంగి అందువలన కొందరు కార్మికులకు పనులుకూడా పోయాయి మరో వంకబొగ్గుకొరతవల్ల దేశంలోనలుమూలలా చాలా పరిశ్రమలు మూలబడ్డాయి, లేక, పాక్షికంగా పనిచేస్తున్నాయి కాకుంటే యంత్రాలు ఆయిల్ వైపు మళ్ళడానికి ప్రయత్నిస్తున్నాయి

తెలుగుదేశానికి కేటాయించిన బొగ్గులో ఐదుశాతమే సప్లయిఅయింది కొత్తగూడెంలో మాత్రం బొగ్గు గుట్టలు గుట్టలుగా పడివుంది

దేశం మొత్తంమీద బొగ్గుఉత్పత్తి తక్కువగా వుంది అయినా, ఉన్న బొగ్గుగుట్టలు అవసరమైన చోటికి పోయేందుకు కార్లులేవు

నిరుద్యోగ, ఆముందిటేమా సరిపోయినంత బొగ్గులేక వ్యాగన్ల ఉత్పత్తి కర్మాగారాలను కొన్నింటిని మూసివేశారు అసలువ్యాగన్లు ఎగుమతిచేయగగినన్ని కూడా వున్నాయని అంచనాలు కాని ఇప్పుడు వ్యాగన్ల సప్లయిలేక బొగ్గు మూలబడ్డది

ఉక్కు ఉత్పత్తి మనకు సరిపోయినంతా జరుగుతోందని మంత్రి స్వర్ణ సింగ్ ప్రకటించారు కాని ఉక్కు దిగుమతి తక్కువయ్యే వ్యాగన్లఉత్పత్తి దెబ్బతిన్నదట

మనకున్న ఓడలే తక్కువ అవీ ఎక్కువగా కోస్తావ్యాపారానికి ఉపయోగపడేవే వాటికి సరిపోయినంతసరుకులేక కొంత ఖాళీగా నేపోతున్నాయి కానిఅరవాణాసరుపాయం మేరకు వడి బొగ్గుగమ్యాన్ని చేరడంలేదు

ఇదే అరాచకం పెట్టుబడిదారీ వి

ప్రపంచ ఆరోగ్యసంస్థలో కమ్యూనిస్టురాజ్యాలకుస్థానం

ఇవ్వాలని జెకోస్లావేకియా ఆరోగ్య మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

పశ్చిమ దేశాలు, సామ్రాజ్యవాద కూటమి ఇంతవరకు సాగించుతూ వచ్చిన వివక్షతా పూర్వక విధానంవలన ప్రపంచ ఆరోగ్య సంస్థలో సభ్యత్వం పొందని నవచైనా, తూర్పు జర్మనీ ఉత్తర వియత్నాం, కొరియా ప్రజా రిపబ్లిక్, మంగోలియా ప్రజా రిపబ్లిక్ మొదలైన రాజ్యాలకు స్థానం యివ్వాలని జెకోస్లోవేకియా ఆరోగ్యశాఖ మంత్రి ఓసెఫ్ నేడిక్కడ పత్రికల వారితో అన్నారు

ప్రపంచ ఆరోగ్యసంస్థ మహాసభలో తమ ప్రతినిధివర్గం ఈ మేరకు ఒక ప్రతిపాదన ప్రవేశపెడుతుందని ఆయన తెలియజేశారు

వలసవిధానం అంతం కావాలని సోవియట్ రష్యా ప్రతిపాదించే తీర్మానాన్ని తాము బలపరుస్తారని జెక్ ప్రతినిధి తెలియజేశారు ఇంకా ఇలా అన్నారు

"భారతదేశంలో తాము పర్యటించేకాలంలో భారత ఆరోగ్యశాఖా మంత్రిని మేము కలుసుకొని జెకోస్లోవేకియాకు ఆయనను ఆహ్వానించదలిచాము ఆరోగ్య నిపుణులు పరస్పరం సంప్రదింపులు జేసేవిషయం చర్చిస్తామని అన్నారు

లుముంబా ప్రభుత్వం

లుముంబా అనుయాయులకు జెకోస్లోవేకియా ఆయుధాలు అందించుతున్నారనే ప్రచారం సామ్రాజ్యవాదులప్రచారమని ఒక ప్రశ్నకు సమాధానంయిస్తూ జెక్ మంత్రి అన్నారు లుముంబా ప్రతినిధులు ఈ మహాసభకు హాజరు కావాలని తాము కోరతున్నట్లు తెలిపారు

జెకోస్లోవేకియా దేశంలో ఆరోగ్య కార్యకలాపాలను సంఘపరం చేయడంలో ఎంతో ముందుకు పోయిందన్నారు 1960 నాటికి ప్రతీ 570 మందికి ఒక్కొక్క డాక్టర్ ఉంటారని అన్నారు

పోలియో మొదలైన అంటు వ్యాధుల నివారణలోకూడా తాము కొలవరకు విజయం సంపాదించగల్గామనీ, దేశంలో 35 లక్షలమంది పిల్లలకు పోలియో వ్యాక్సినేషన్ జరిగిందనీ, అందుచేత ఇటీవల కాలంలో ఒక్క పోలియో కేసుకూడా రాలేదనీ అన్నారు

చైనా సభ్యత్వ సమస్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ప్రపంచ ఆరోగ్య మహాసభలో కొమిన్‌టాంగ్ చైనా సభ్యత్వాన్ని తొలగించి, ఆ స్థానంలో జనచైనాకు సభ్యత్వం యివ్వాలన్న ప్రతిపాదనను ఈ సమావేశంలో చర్చను తీసుకొనరాదన్న అమెరికావారి తీర్మానం నేడు ఆమోదించబడింది

అమెరికా తీర్మానానికి అనుకూలంగా 35 వోట్లు, వ్యతిరేకంగా 24 వోట్లు వచ్చాయి 15 దేశాలవారు వోటింగులో పాల్గొనలేదు మరొక 20 దేశాల ప్రతినిధులు మహాసభకు హాజరుకాలేదు

ఇండియా అమెరికాతీర్మానానికివ్యతిరేకంగా వోటుచేసింది పాకిస్తాన్, నేపాల్, సింహళదేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు

వోటింగ్‌కు ముందు సోవియట్ ప్రతినిధి మాట్లాడుతూ, చైనా ప్రజా రిపబ్లిక్‌కు మహాసభలో వుండకలసిన స్థానాన్ని అశాస్త్రీయంగా కొమిన్‌టాంగ్ ప్రతినిధి ఆక్రమించుకొన్నాడని విమర్శించారు 60 కోట్ల చైనా ప్రజల తరఫున ప్రాతినిధ్యంవహించగల హక్కు చైనా ప్రజారిపబ్లిక్‌కు మాత్రమే గలదని ఆయన ఉద్ఘాటించారు

సమస్యను ఇప్పుడు చర్చకుతీసుకొనరాదన్న అమెరికా తీర్మానాన్ని బలపరుస్తూ దక్షిణకొరియా, దక్షిణ వియత్నాం, టర్కీల ప్రతినిధులు మాట్లాడారు

ఘనా, నార్వే, క్యూబా మొదలుగాగల దేశాల ప్రతినిధులు సోవియట్ ప్రతిపాదనను బలపరుస్తూమాట్లాడారు

అమెరికా తీర్మానానికి వ్యతిరేకంగా ఈ క్రింది దేశాలు వోటుచేశాయి

ఇండియా, ఇండోనీషియా, బర్మా, ఘనా, అఫ్ఘనిస్తాన్, విక్కి అరబ్బు రిపబ్లిక్, యుగోస్లావియా, నార్వే, సైబీరియా, క్యూబా, మొరాకో, సోమలిస్టు దేశాలు

తీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, తాయిలాండ్, ఫిలిప్పీన్స్, టర్కీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కొమిన్‌టాంగ్ చైనా

ప్రభుత్వ భీమాపథకం పనివారికి ప్రయోజనకరంగా ఉండనీ, అందుచేత దానిని మైనారు అంతిమ అమలు జరపాలనీ ప్రభుత్వ భీమాపథకం కార్పొరేషన్ డైరెక్టర్ జనరల్ బెంగుళూరులో అన్నారు.

డా॥ లక్ష్మణస్వామి ముదలియార్

ప్రపంచ ఆరోగ్య మహాసభ అధ్యక్షుడుగా ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

డాక్టర్ ఎ లక్ష్మణస్వామి ముదలియార్ 1961 సంవత్సరానికిప్రపంచ ఆరోగ్య మహాసభ అధ్యక్షుడుగా నేడు ఎన్నికయ్యారు

ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న పదునాలుగవ ఆరోగ్య మహాసభలో భారత ప్రతినిధివర్గ నాయకుడుగా డాక్టరు లక్ష్మణస్వామి ముదలియార్ వ్యవహరిస్తున్న విషయం పాఠకులకు విదితమే

హర్షధ్వానాలమధ్య డాక్టర్ ముదలియార్ అధ్యక్షస్థానాన్ని స్వీకరించారు

డాక్టర్ మార్టి సెజ్ మర్టిట్టీ (అర్జెంటైనా) డాక్టర్ ప్లోజహార్ (జెకోస్లోవేకియా) డాక్టర్ సామెంటె (ఫిలిప్పీన్స్) గార్లు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు

తొమ్మిదిమంది సభ్యులతో ఒక జనరల్ కమిటీని ఎన్నుకొన్నారు అందులో ఈ క్రింది దేశాల ప్రతినిధులు వుంటారు ఫ్రాన్స్, ఘనా, పాకిస్తాన్ సౌదీ అరేబియా, స్వీడన్, టాగో సోవియట్ యూనియన్, బ్రిటన్, వెనుజులా

అకాలీలచే 144 సెక్షన్ ఉల్లంఘన

జలంధర్, ఫిబ్రవరి 6

ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో చర్చలుజరపడానికి అకాలీ నాయకులు మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్ ఈ నగరంమీదుగా వెళ్తున్న సందర్భములో అకాలీలు నేడు వారిని ఊరేగించారు 144 వ సెక్షనును ధిక్కరించి ఈ ఊరేగింపు జరిపారని పోలీసులు కేసు రిజిష్టరు చేశారు

అరెస్టులు

సమూహాలు, ఊరేగింపులపై గల నిషేధాన్ని ఉల్లంఘించారనే ఆరోపణపై పంజాబ్ మాజీమంత్రి, శాసన సభ్యుడు అయిన లాలాజగత్ నారాయణ్, శాసనమండలి సభ్యుడు శ్రీ వీరేంద్ర మరి నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు మిగతా నలుగురు జనసంఘం, పంజాబ్ విభజన నిరోధక సమితి, మహిళా ఆర్యసమాజ్‌లకు చెందిన కార్యకర్తలు

హోషియార్ పూర్‌లోని ఆర్య సమాజ్ మందిర్‌లో హిందూ దేవాలయాల ప్రతినిధుల సదస్సును జరపడంలో వీరు పాత్రవహించారని ఆరోపించబడింది మతేతర ప్రయోజనాలకు సమావేశాలు జరపడం నిషేధించబడింది

విజయవాడలో దొంగల అరెస్టు

విజయవాడ, ఫిబ్రవరి 7

విజయవాడలో ఈ రోజు ఒక బంగారపుకొట్టులో పోగులు ఎత్తుకు పోవటానికి ప్రయత్నించుతుండగా నాగార్జునచెట్టి (కలకత్తా) షేక్ బాషు (కుధుర) అనే దొంగల్ని స్థానిక పోలీసులు అరెస్టుచేశారు. (వి వి)

అంబాలా జిల్లాలో 5870 ఎకరాల పకుగ్రాసం కరదడల్ల చెడిపోయింది

'ప్రపంచ మానవాళి ఇక వలసవిధానాన్ని సహించదు'

ప్రపంచ ఆరోగ్య మహాసభకు ప్రధాని కృశ్చేవ్ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

వలసరాజ్యాధిపతులు, అభివృద్ధి నిరోధకులు ఒక పక్షంగాన, ప్రపంచ ప్రజలందరికీ సౌఖ్యం చేకూర్చాలని కృషిచేసే అభివృద్ధికర శక్తులు మరో పక్షంగాను ఉంటూ నేడు తీవ్రంగా సంఘర్షించుకుంటున్న సమయంలో ఈ మహాసభ జరుగుతున్నదనీ, మానవాళిలో అత్యధికభాగం వలస విధానం క్రింద మగ్గడానికి యిక ఎంతమాత్రం ఒప్పుకోరనీ ప్రస్తుత యుగం స్పష్టంగా దీనిని వ్యక్తంచేస్తున్నదనీ, ప్రధాని కృశ్చేవ్ ప్రపంచ ఆరోగ్య మహాసభకు సందేశం యిస్తూ తెలియజేశారు

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ సెర్జి కురసోవ్ ఈ సందేశాన్ని ప్రతినిధుల సభలో నేడు చదివి వినిపించారు

"శాంతిని, అంతర్జాతీయ సహకారాన్ని ముఖ్యంగా ఆరోగ్య రంగంలో పెంపొందించడానికి సోవియట్ ప్రజలు, ప్రభుత్వమూ తమ శక్తికొలదీ కృషి చేస్తారు" అని కృశ్చేవ్ తమ సందేశంలో తెలిపారు

అమెరికా ప్రతినిధి బర్నెట్ మాట్లాడుతూ కొత్తగా సభ్యత్వం పొందిన ఆఫ్రికా రాజ్యాలను అభినందించారు వచ్చే సంవత్సరాల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంకా అభివృద్ధి చెందగలదని తామాశించుతున్నట్లు తెలియజేశారు

తీసుకొనడంకోసం కాంగ్రెసు అధ్యక్షునికి పంపాలని నిర్ణయించింది కాంగ్రెసు అభ్యర్థి పొందిన యీ పరాజయంతో ఒక పార్లమెంటు సభ్యునికి, కొంతమంది అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులకు సంబంధం వుండడం వలనే నిజానికను అఖిలభారత కాంగ్రెసు కమిటికి పంపించాలని నిర్ణయించిందట

హిందూస్థాన్ విమాన కర్మాగారం కార్మికులకు జీతాల హెచ్చింపు

బెంగుళూరు, ఫిబ్రవరి 6

సంవత్సరానికి రు 28 లక్షలు అదనంగా వ్యయంకాగల కొత్త జీతాల స్కేళ్ళను హిందూస్థాన్ విమాన కర్మాగారం కార్మికులకు వర్తింపచేసే ప్రకటనను శ్రీకృష్ణమీనన్ నేడిక్కడ చేశారు

కొత్తజీతాల స్కేళ్ళలో రోజువారీ కూలీ పద్ధతిని రద్దు చేశారు కరువుభత్యాన్ని మూలవేతనంతో మరికొంత ఎక్కువగా విలీనంచేశారు కనీస జీతాలను ప్రస్తుతంఇస్తున్న రు 75 లు నుంచి రు 80 కు పెంచారు బోనసుపథకాన్ని పునర్నిర్ణయించారు

ప్రతికార్మికునికికనీసంరూపాయలు జీతం పెరుగుతుందని, ఫ్యాక్టరీలో ఉన్న 15 వేలమంది కార్మికులలో అత్యధికులకు రు 10 నుంచి రు 11 వరకు జీతం పెరుగుతుందని కార్మికుల సభలో మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ అన్నారు

కొన్ని సంవత్సరాలక్రిందట ఫ్యాక్టరీలో పరిస్థితులు బాగులేవని, కాని గత రెండు మూడు సంవత్సరాలలో ఉద్యోగులకు మానేజిమెంటుకు సుధ్య తీవ్రమైన విభేదాలు కలుగలేదని అన్నారు గత పన్నెండు మాసాల్లో సుమారు 20 ఉన్నత రక్షణశాఖ పారిశ్రామిక సంస్థలు కార్మిక వివాదాలు లేకుండా పనిచేశాయని, పని నిలుపుదల వలన 400 పనిరోజులు మాత్రమే నష్టమైనాయని అన్నారు ఉత్పత్తి కూడ పెరిగిందని శ్రీ మీనన్ అన్నారు

జనాభాలెక్కల తయారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

భారతదేశ చరిత్రలో పదోసారి - ఫిబ్రవరి 10 నుండి మార్చి ఒకటో తేదీ వరకూ జనాభా లెక్కలను తీసుకొనబోతున్నారు

మొట్టమొదటిసారిగా జమ్మూ - కాశ్మీర్‌లోనూ, మంచుతో వుండే హిమాలయ ప్రాంతాల్లో మాకూడా ఈసారి లెక్కలు తీస్తారు

ప్రధానినెహ్రూరాజీనామా చేయాలని కాంగ్రెసు ముఠాతగవులు

ప్రదేశ్ శాసనసభాపార్టీ కార్యవర్గఎన్నికకు అప్పుడే ఉభయవర్గాల సమాయత్తం

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, ఫిబ్రవరి 7

గత నాల్గవ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశంలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం రాష్ట్ర కాంగ్రెసులోని రెండు మురాలవారినీ ఎటూ ఐదమిద్దంగా తేల్చుకోలేని స్థితిలోనే వదిలింది

ప్రధానినెహ్రూ తమ ప్రసంగంలో యూనిటీ ఫ్రంటును నిశితంగా విమర్శించి, ఆ ఫ్రంటును అనైక్యత పెంచే ఫ్రంటుగా పేర్కొనడమేగాక సంతకాల ఉద్యమాన్ని నీచమైన ఎత్తుగడలని విమర్శించడాన్నిబట్టి ముఖ్యమంత్రి, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆదిగాగల అధికారముఠా నాయకులు సంతృప్తిని వెల్లడిస్తున్నారు

ఇక అనధికార ముఠావారి వైఖరిని పరిశీస్తే ఇప్పటివరకూ వీరంతా ప్రధాని విమర్శించిన యూనిటీ ఫ్రంటు పేరిటనే వ్యవహరించుతున్నప్పటికీ, ముఖ్యమంత్రి ఆరు నెలలకుపైగా శాసనసభా కాంగ్రెసు పార్టీని సమావేశపరచక పోవడాన్నీ, పైగా ఆ పార్టీ కార్యవర్గాన్ని నామినేట్ చేయడాన్నీ ప్రధాని నెహ్రూ విమర్శించినందుకు సంతసం వెలిబుచ్చుతున్నారు మరొక నెలలోనే యీ కార్యవర్గానికి ఎన్నికలు జరపాలన్న కోర్కెను శ్రీ నెహ్రూ తెలపడం వల్లకూడా వీరు ఆనందపడుతున్నారు

ఈ విధంగా రెండు ముఠాలమధ్య సామరస్యం నెలకొల్పడానికి ప్రధాని నెహ్రూ ఏ విధంగానూ తోడ్పడజాలక పోయారు కాంగ్రెసులో ముఠాతగవులు సాగుతూనేవున్నాయి

ఇంతకూ ప్రధాని నెహ్రూ రాకవల్ల తేలిన ఒక ముఖ్య విషయం ఏమిటంటే కాంగ్రెసు శాసన సభాపార్టీ కార్యవర్గానికి ఎన్నికలు జరపవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పడమని ఇక్కడ రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు, ఇదే విషయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పళ్లంరాజుకూడా చెప్పారని శ్రీ నెహ్రూయే తెలపడంవల్ల ఇక ఈ ఎన్నికలు తప్పవని భావిస్తున్నారు

సాధారణ పరిస్థితులలో అయితే యీ ఎన్నికలు ఒక మామూలు కార్యక్రమంగానే జరిగిపోయే విధాని ఇప్పుడు 148 మంది సభ్యులు రిక్విజిషన్ నోటీసు ఇచ్చిన తర్వాతి జరగబోయే యీ ఎన్నికలకు చాలా ప్రాముఖ్యం ఏర్పడుతున్నది

ప్రధాని చేసిన ప్రసంగం అనధికార ముఠావారి కేమీ ఆశ్చర్యం కలిగించలేదు—వారు ఎలాగూ తమను యీ సంతకాల కార్యక్రమంపై శ్రీ నెహ్రూ విమర్శిస్తారనీ, అందుకు చేయగలిగిందేమీ వుండదనీ, ముందుగానే అనుకున్నారట అయితే తాము పంపిన రిక్విజిషన్ నోటీసుకూ, సంతకాల సేకరణకూ ప్రధాని నెహ్రూ ఎలాటి తారతమ్యాన్నీ చూపకపోవడంమాత్రం వీరికి కొంతి మనస్తాపాన్ని కలిగించింది

పార్టీ కార్యవర్గానికిజరగబోయే ఎన్నికలు ఈ రెండు ముఠాలమధ్య అధికారం హస్తగతం చేసుకోడానికి జరిగే పోరాటంలో ఒక కొత్త దశను తెలుపుతున్నాయి

ముఖ్యమంత్రి ప్రకటనల అర్థం

లోగడ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేసిన కొన్ని ప్రకటనలలో తమపార్టీలో మెజారిటీ తమకు అనుకూలంగా లేదని తమకు విశ్వాసం కలిగితే తమపార్టీ నాయకత్వానికి రాజీనామా ఇస్తానని తెలిపారు ఇందువల్లగూడ యీ ఎన్నికలకు అధికతర ప్రాధాన్యం ఏర్పడింది ఇప్పుడిక ఎవరి బలాబలాలు ఎంతటివో తేలవలసివుంది

ఈ సందర్భంలో లోగడ ప్రదేశ్ ఎన్నికల సంఘానికి జరిగిన ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన గమనార్హం ఆ సంఘానికి శ్రీ ఎస్ నుబ్బారెడ్డిని ఎన్నుకుంటే అందువల్ల ఒక పెద్ద సంక్షోభం కలిగి వుండేదనీ, తాను తన మంత్రివర్గ సహచరులతో ఇష్టాగోష్ఠిగా సంప్రతించిన మీదట సమర్పించిన పేర్ల జాబితాను అది సవాలుచేసినట్లు కాగలదు కాబట్టి తానా విషయమై చాలా తీవ్రవైఖరిని అవలంబించవలసివుంటుందనీఅన్నారు

ఇక నిప్పుడు శాసనసభా కాంగ్రెసు పార్టీలో జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రిబలపరచిన అభ్యర్థులుపరాజయం పొందడమే సంభవించినట్లయితే అది ఆ పార్టీ నాయకునిలో విశ్వాసం లేకపోవడాన్ని మాత్రమే తెలుపుతుందని ఇంగితమున్నవారందరూ ఎరిగినదే అలాంటి పరిస్థితిలో నాయకుడు కలిగినదంతా తనపై విశ్వాసప్రకటన చేయమని కోరడమో, లేక మెజారిటీ అభిప్రాయానికితలఒగ్గడమోమాత్రమే

అనధికార ముఠా సంబరం

తాముచేసిన బహిరంగ ప్రకటనలను, ఆరోపణలను ప్రధాని నెహ్రూ విమర్శించినప్పటికీ, పరిపాలన పరిశుద్ధంగా వుండాలనినొక్కివక్కాణించినప్పుడంబట్టి, పరిపాలనకు సంబంధించినవిషయాలపై తనసహచరులతో విభేదించినప్పుడు ముఖ్యమంత్రి వారిని సంప్రతించి తీరాలనీ, వారిని ఖాతరు చేయకపోవడం విరమించాలనీ, ఇతరులకాఖలలోతరచుగా జోక్యం కలుగచేసుకోవడం మానాలనీ చెప్పడాన్నిబట్టి అనధికారముఠావారు ఉల్లాసపడుతున్నారు

తాను తన సహచరులతో విభేదించినపుడు ఏవిధంగా చర్చలుజరుపుతారో ప్రధాని నెహ్రూ వివరించినట్లు తెలుస్తున్నది ఆ విధంగా తన అభిప్రాయాలకు అనుగుణంగావారినిమార్చలేనపుడు ఆమంత్రి బాధ్యతలు ఆయనకే కాచ్చుగా తెలిసివుంటాయి కాబట్టి ఆ విభేదించిన అంశాన్ని ఆయన విచక్షణకేవదులుతానని చెప్పారనికూడ అంటున్నారు ఇక్కడ ముఖ్యమంత్రి తదితరమంత్రులు కాబల్లోఅనవసరంగాజోక్యంకలుగచేసుకుంటున్నారనేది అనధికార ముఠావారు అధికార ముఠాపై చేసిన ఆరోపణలలో ఒక ముఖ్యాంశం

ఇంతేగాక శాసనసభ కాంగ్రెసు పార్టీలోని సభ్యురాండ్రు కొందరు ఐదవ తేదీ ఉదయం ప్రధాని నెహ్రూను కలుసుకొని అధికార ముఠాలో ఒక ప్రముఖునికి అత్యంత సన్నిహితంగా వుండే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలోని ఒక సభ్యురాలు ఏవిధంగా ఏయే విషయాలలో జోక్యం కలుగ చేసుకుంటున్నదో సోదాహరణంగా తెలియజేశారని అంటున్నారు దానిమీద ప్రధాని నెహ్రూ చాలా కలత చెందారనీ, ఆ వ్యక్తి పేరును కూడ వ్రాసుకున్నారనీ తెలుస్తున్నది

అయితే ప్రధానినెహ్రూ అనధికార ముఠావారి సంతకాల ఉద్యమాన్ని విమర్శించినందువల్ల ఆ ముఠాలోని కొందరైనా నిరుత్సాహ పడతారనీ, వారి చే సంతకాలను ఉపసంహరించుకొనేలా చేయవచ్చుననీ అధికారముఠావారు భావిస్తున్నారట

ఇదిఇలావుండగా ప్రధాని నెహ్రూ ప్రసంగం కాంగ్రెసులోని సామాన్య కార్యకర్తలమీద ఎలాంటిప్రభావాన్ని కలిగిస్తుందో ఇప్పుడప్పుడే చెప్పడం కష్టమనీ, అలాగే జరగబోయే ఎన్నిక ఫలితం గురించి చెప్పలేమనీ అంటున్నారు

ఇప్పటికప్పుడే అనధికారముఠావారు ప్రధాని ప్రసంగం ఫలితాన్ని తేరిపారజేసుకోడానికి సమావేశమై చర్చలు జరిపి, ఆత్మవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు

ఇక అధికారముఠావారు అన్ని విధాలా తమ పలుకుపడిని ఉపయోగించడానికి సమాయత్తమవుతున్నారు అప్పుడే శ్రీ అల్లూరి కోస్తా జిల్లాలలో పర్యటించడానికి పయనమైపోయారు ఈ అవకాశాన్ని తన పక్షానికి బలం చేకూర్చుకొనడానికి ఉపయోగించుకొనక మానరని పరిశీలకులు భావిస్తున్నారు

పులివాగు,ఇప్పలప్రాజక్టు పథకాలకు శంకుస్థాపన

మునగపాడు, ఫిబ్రవరి 7

విజయవాడ తాలూకాలోని పులివాగుపై మునగపాడు చెరువు పథకానికి పి డబ్ల్యు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేటి మధ్యాహ్నం శంకుస్థాపన చేశారు

మైలవరం సమితి అధ్యక్షులు శ్రీ యస్ రామకృష్ణయ్య స్వాగత పత్రం సమర్పించారు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్పెషల్ డివిజన్ శ్రీ జి సుబ్బారావు ఈ ఆనకట్ట పథకం వివరాలను తెలియజేస్తూ యిలా చెప్పారు

ఆనకట్ట పొడవు 857 అడుగులు కుడికాలవ పొడవు 4 మైళ్ళ 3 ఫర్లాంగులు ఈ కాలవక్రింద పన్నాలుగు వందల యకరాలు సాగు అవుతుంది

ఎడమవైపు కాల్వ పొడవు 1 మైలు 2 ఫర్లాంగులకు పైగా ఉంటుంది మారుయకరాలు సాగు అవుతుంది

ఈ ఆనకట్టల నిర్మాణానికి మొత్తం 5 లక్షల తొంబై ఏడువేల రూపాయలకు పైగా అవుతుంది అదనపు సాగువలన 750 టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది దీనివలన ప్రభుత్వానికి 6 42 శాతము లాభంవస్తుంది

ఈ ఉత్సవానికి శాసన సభ్యులు శ్రీయుతులు కాశాని వెంకటరత్నం, వెల్లంకి విశ్వేశ్వరరావు, మరుపిళ్ళ చిట్టి, సూపరింటెండెంటు యింజనీరు శ్రీ సి కృష్ణారెడ్డి, సూపరింటెండెంటు యింజనీరు (విద్యుచ్ఛక్తి) శ్రీ సి అవధాని, జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్ కేపాగార్లు హాజరయ్యారు

మంత్రి సత్యనారాయణ రాజుగారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు (వి వి)

గవర్నరు ప్రసంగంపై యు పి విధానసభ చర్చ

లక్నో, ఫిబ్రవరి 7

యు పి విధాన సభలో నేడు గవర్నరు ప్రసంగంపై చర్చ ప్రారంభమైంది ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోక్‌సింగ్ మాట్లాడుతూ వివిధ శాఖలలో లంచగొండితనాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి గవర్నరు ప్రసంగంలో ఎక్కడా లేదన్నారు మంత్రులు జీతాలు తగ్గించుకోవడం ప్రచారం కోసమేనని అన్నారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఉదల్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య ఉచితంగానూ నిర్బంధంగానూ ఉండాలని అన్నారు

అందుకు ముందు కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కేవల్ కిశోర్ గవర్నరుప్రసంగాన్ని అభినందించుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారట్టి మంత్రులు జీతాలను తగ్గించుకోవడాన్ని బలపరచారు

విజయనగరంలో పెట్రోల్ ఎల్లాయిస్ ఫ్యాక్టరీ కార్మికుల అరెస్టు

విజయనగరం, ఫిబ్రవరి 7

రెండు నెలల క్రితం లాకౌట్ చేసిన స్థానికి పెట్రోల్ ఎల్లాయిస్ కార్పొరేషన్‌ను ఈ నెల 2 వ తేదీన పోలీసు బందోబస్తుతో తెరిచారు మొదటి రెండురోజులు నాల్గవవంతు మాత్రమే

మృతవీరులు

(1వ పేజీ తరువాయి)

రాల నుండి కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రజాపోరాటాలను నడిపింది ఎన్నో త్యాగసంప్రదాయాలను నెలకొల్పింది ఆంధ్రప్రజలలోగణనీయమైనస్థానాన్ని పొందింది వేలమంది కమ్యూనిస్టు వీరులు ప్రజాసేవకులుగా అపూర్వ చరిత్రను నిర్మించారు

విద్యార్థులు, యువకులు, కృషీవులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, చేతివృత్తులవారు, ఉపాధ్యాయులు మొదలగువారెందరో కమ్యూనిస్టు ప్రజాసేవకులుగా ఈ విప్లవపోరాటాలలోతమ ప్రాణాలనుసైతం త్యాగం చేశారు భవిష్యత్తుకు బాటవేశారు అత్యున్నత రీతిలో మానవులు తమ జీవితాలను ఎలా సార్థకంచేసుకోవాలో మార్గాన్ని చూపించారు

ఈ అమరవీరులు ఏయే ఆశయ కార్యక్రమాలకు త్యాగం చేశారో వాటిని యింకా కమ్యూనిస్టుపార్టీ, యితర ప్రజాతంత్రవాదులు, ప్రజలూ సాధించవలసివుంది వారు చేసిన బాటను పయనించి విజయాలు సాధించవలసి వుంది మొట్టమొదటిసారిగా ఆంధ్రలో భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరుగుతున్న సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ అంతటా ఈ అమరవీరులగాథలను గానము చేయవలసి వుంది ప్రజానీకాన్ని జాగృత మొనర్చాలి భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభలో వారి చరిత్రను కానుకగా సమర్పించాలి

కనుక పార్టీ కమిటీలుతమప్రాంతంలో జరిగిన ఘటనలను తమ ప్రాంతమునకు చెందిన మృతవీరుల జీవిత చరిత్రలను, ఫొటోలను సేకరించిమార్చి 5 తారీఖులోపుగా మహాసభ ఆహ్వానసంఘ కార్యాలయానికి (గవర్నరుపేట, విజయవాడ) పంపగోరుచున్నాము ప్రతి మృతవీరుని చరిత్ర సేకరణలో ప్రజలను, ఆయా కుటుంబాల వారిని, వారితో కలిసి పనిచేసిన వారిని, ఆయా స్థానిక యూనిట్లను సంప్రదించి సాధ్యమైనంత ఎక్కువ భాగట్టాను సాధ్యమైనంత త్వరలో పంపగోరుచున్నాము."

బీహారు శాసనసభ కాంగ్రెస్ పక్ష నాయకుడు

శ్రీ వినోదానంద్ ఝా ఏకగ్రీవ ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 8

బీహారుకాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడుగా కాబినెట్ మంత్రి పండిట్ వినోదానంద్ ఝా నేటి ఉదయం జరిగిన పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

నాత్కాలిక ముఖ్యమంత్రి శ్రీ దీప నారాయణ సింహా శ్రీ ఝా పేరు ప్రతిపాదించారు సహకారశాఖా మంత్రి శ్రీ జగన్ నారాయణలాల్ బలపరిచారు

సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ గతరాత్రి జరిగినఓటింగులోఇద్దరు అభ్యర్థుల బలాబలాలనుశాసనపరిశీలించానని అన్నారు అందులో అత్యధిక సంఖ్య వోట్లు వచ్చినవారిని పార్టీలోని ఒక సీనియర్ సభ్యుడు ప్రతిపాదించాలనీ, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే తాము హర్షిస్తామనీ అన్నారు అప్పుడు శ్రీ వినోదానంద్ పేరును ప్రతిపాదించడం, బలపరచడం జరిగింది

ఎన్నిక ముగియగానే పైట్ కేరింపజలు వినోదానంద్ జిందాబాద్ అని నినాదాలు యిచ్చారు

శ్రీ వినోదానంద్ ఆ తరువాత తన ప్రత్యర్థి అయిన శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా వద్దకు వెళ్లి ఆయన శుభాకాంక్షలను కోరారు

"నేను ఈ ఓటమిని ఇప్పటితో మరచి పోతున్నాను" అని ఆయన అన్నారు

తొలివార్తలు

పాట్నా, ఫిబ్రవరి 7

బీహారు కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుని ఎన్నిక నిమిత్తం పార్టీ సభ్యులు నేడిక్కడ రహస్య ఓటింగులో పాల్గొన్నారు సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు

277 మంది సభ్యులకు 269 మంది వోటింగులో పాల్గొన్నారు నాయకత్వానికి పోటీచేస్తున్న ఇద్దరిలో ఎవరికి ఎక్కువబలం ఉన్నదో ఈ రహస్య ఓటింగుద్వారా తేల్చుకొనిఎక్కువఓట్లు వచ్చిన వారిని శ్రీ సంజీవరెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు ప్రతిపాదిస్తారు

శాసన సభాకాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా పండిట్ వినోద్ నాథ్ ఝా గార్లు పోటీ చేస్తున్నారు

లోపలికి వెళ్ళారు ఇంజనీరుపేపాండే మరి 24 మంది నాయకులు 151 సెక్షన్ క్రింద అరెస్టు చేయబడ్డారు ఫ్యాక్టరీ గేటు దగ్గర కార్మికులు పికెటింగ్ చేస్తున్నారు సుమారు 50 మంది అరెస్టయ్యారు. (వి వి)

తెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా వీరవాసరం పంచాయతీ ఈ దిగువ పేర్కొనబడిన పనిచేయుటకు ది 20-2-61 తేదీ సాయంకాలము 4 గంటలవరకూ యీ దిగువ సంతకము కోరువారిచే తెండర్లు తీసుకొనబడును రు తేదీ సాయంకాలము 5 గంటలకు తెండరు తెరువబడును డిపాజిట్లు లేని తెండర్లు నిరాకరింపబడును ఇతర వివరములు యీ పంచాయతీ ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొనవలెను

వివరములు

1 పంచాయతీ సత్రపు బాగుచేయుటకు ఎస్టిమేటు మొత్తం రు 2000-00 డిపాజిట్టు రు 100

2 మెటలురోడ్లు రిపేరు చేయుటకు ఎస్టిమేటు మొత్తం రు 5850-00 డిపాజిట్టు రు 295

3 రబ్బిషురోడ్లు బాగుచేయుటకు ఎస్టిమేటు మొత్తం రు 8650-00 డిపాజిట్టు రు 285-00

4 ఈపంచాయతీ వారపు, రోజువారీ సంతలు 1961-62 సంవత్సరం పాడుటకు డిపాజిట్టు రు 750

5 ఈ పంచాయతీ ఏరియాలో నున్న చెర్వులోని చేపలనుపభవించుటకు డిపాడిట్టు రు 20

ఎమ్ డ

యు పి. విధానసభ సమావేశంతేదీలమార్పు

స్పీకర్ ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 7

యు పి విధానసభ శీతాకాల సమావేశం వాయిదావేయడం సభాహక్కులకు భంగకరమనే అభ్యంతరాన్ని స్పీకరు శ్రీ ఎ జి ఖేర్ నేడు త్రోసివేశారు సమావేశం జరుగుతుందని ప్రకటించి ఆ తరువాత లేదని మార్పు చేస్తూ గవర్నరు తిరిగి ఉత్తర్వు జారీచేయడం సభాహక్కులకు భంగకరమని ప్రతిపక్ష నాయకుడు శ్రీ త్రిలోక్ సింగ్ నిన్న నోటీసు ఇచ్చారు అందుపై స్పీకరు నేడీ ప్రకటన చేశారు

రేడియో

శుక్రవారం, ఫిబ్రవరి 10

శక 1882 మాఘ 21

విజయవాడ

357 1 మీ [840 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు, అఖండ గౌతమి (జానపదం) దేశభక్తిగేయం రంజని, 6-40 భక్తిరంజని - అన్నమాచార్య కీర్తనలు, 7-0 కె వా, 7-15 జగ్గయ్యపేట భానిం సాహెబ్ బ్యాండు వాద్యం, 7-40 గాంధీ కథ- గాంధీజీ జీవితగాథలు (హైకి), 8-0 అం వా, 8-15 హిం వా, 8-30 కథకుంతలా రావుగారి, మధ్యాహ్నము 12-30 కార్మికులకు ఆంధ్రదేశపు జానపద గేయాలు, 1-0 జక్కయ్యపేట భానిం సాహెబ్ బ్యాండువాద్యం, 1-30 వరనిర్గమం (6 వ భాగం), 1-50 కె వా, 2-30 జగ్గయ్యపేట భానిం సాహెబ్ బ్యాండు వాద్యం, 7-40 గాంధీ కథ- గాంధీజీ జీవితగాథలు (హైకి), 8-0 అం వా, 8-15 హిం వా, 8-30 కథకుంతలా రావుగారి, మధ్యాహ్నము 12-30 కార్మికులకు ఆంధ్రదేశపు జానపద గేయాలు, 1-0 జక్కయ్యపేట భానిం సాహెబ్ బ్యాండువాద్యం, 1-30 వరనిర్గమం (6 వ భాగం), 1-50 కె వా, 2-30 ఎల్ ఎస్ శ్రీనివాసన్ వేణువు, 3-45 మా పాఠశాలలకు, సాయంత్రము 5-15 సాయంత్రవధానం, 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రా వా, 6-15 గ్రామస్థులకు- సుందరభారతి స్త్రీలు, పిల్లల ప్రత్యేక కార్యక్రమం, 7-0 కె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 నేదునూరి కృష్ణమూర్తి, 9-0 అం.వా, 9-15 త్యాగరాజకృతి సమాన్నాయం, 9-30 ఉపాసనం - కూచిపూడి యక్షగానం, 11-0 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (ఎ)

405 4 మీ [740 కిలోహెర్జ్]

ఉదయం 6-30 సుప్రభాత్ కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని (మి-రి); 7-0 కె వా, 7-15 జగ్గయ్యపేట భానిం సాహెబ్ బ్యాండు వాద్యం, 7-40 గాంధీ కథ గాంధీజీ జీవితగాథలు, 8-0 అం వా, 8-15 హిం వా, 8-30 కథకుంతలా రావుగారి, మధ్యాహ్నం 12-30 కార్మికులకు [మి రి] 1 0 మహిళా సమాజం స్త్రీలకు ప్రత్యేక కార్యక్రమం, 1-30 మధురాధర భాషి హిందూస్థానీ శాస్త్రీయసంగీత్, 1-50 కె వా, 2-0 షేక్ దావూద్ తబ్లా, 2-10 ఉ వా, 2-20 మా పాఠశాలలకు [ఉర్దూ], 3-45 మా పాఠశాలలకు (మి రి), సాయంత్రం 5-15 సాయంత్రవధానం [మి రి], 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 మరాటీ శ్రోతలకు, 7-0 కె వా, 7-15 గాంధీకథ (ఉ), 7-30 నేదునూరి కృష్ణమూర్తి, 9-0 అం వా, 9-15 ఉ వా, 9-30 ఉపాసనం - కూచిపూడి యక్షగానం (మి రి), 11-0 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ (బి)

49 02 మీ [6120 కిలోహెర్జ్]

ఉదయం 6-30 హై ఎ బలె, 30 36 మీ [9720 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-30 హై ఎ బలె, 1-0 టి బృందం, టి ముక్త, 1-50 హై ఎ బలె, 2-0 ఎస్ ఎస్ శ్రీనివాసన్ వేణువు, 3-45 హై ఎ బలె,

60 12 మీ [4990 కిలోహెర్జ్]

సాయంత్రం 5-15 హై ఎ బలె, 6-15 గ్రామస్థులకు, 7-0 కె వా, 7-15 గ్రామస్థులకు - చేనేత వస్త్రాల ఎగుమతి ప్రసంగం ప్రగడ కోటయ్య, 7-30 హై ఎ బలె 9-0 అం వా, 9-15 భక్తిమకరంద్, 9-30 హై ఎ బలె, 11-0 సమాప్తి

మద్రాస్ (బి)

211 8 మీ [1420 కిలోహెర్జ్]

ఉదయం 6-55 మంగళగానం, 7-0 కె వా, 7-15 సంగీతమంజరి, 7-30 మ ఎ బలె, 8-0 అం వా,

211 8 మీ [1420 కిలోహెర్జ్]

మధ్యాహ్నం 12-0 కార్మికులకు (తమిళము), 12-30 మ ఎ బలె 1-0 మాదర్ విష్పి, 1-30 అం.వా, 1-40 గానమంజరి, 1-50 కె వా, 2-0 మధురగీతం, 2-10 ఉ॥ పాఠశాలలకు (తమిళం),

211 8 మీ [1420 కిలోహెర్జ్]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6-0 అం వా, 6-5 మ ఎ బలె, 6-15 కార్యక్రమ వివరణ [తమిళం], 6-20 జి సుబ్బులక్ష్మి, 7-0 కె వా, 7-15 సంగీతమాల, 7-30 మ ఎ బలె, 9-0 అం వా, 9-15 ప్రసంగము- (ఆంగ్లం), 9-30 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

చేనేత పరిశ్రమకు సరైన ధరకు నూలు సప్లయి అయ్యే మార్గం

నూలుమిల్లుల జాతీయమేనని సూచన

బ్రిటిషు గిరాకీ వున్నప్పుడు మిల్లులు చేనేతకు నూలు సప్లయిని తగ్గించి తాము బలపడుతూ, చేనేత పరిశ్రమను బలహీన పరుస్తున్నవి బ్రిటిషు గిరాకీ లేనప్పుడు చేనేత వారికి ఎక్కువగా నూలును తరలించి, తాము సప్లయి చేస్తున్న నూలును చేనేతవారు వినియోగించుకోనలేక పోతున్నారను నెపంతో ఎగుమతులకు అనుమతులనుపొంది నూలుధరలను విపరీతంగా పెంచుతున్నారు దేశంలో బ్రిటిషు గిరాకీ వున్నప్పుడూ, లేనప్పుడూ కూడా మిల్లు యజమానులు మాత్రం లాభాలను పొందగలుగుతున్నారు ఈ దారుణ పరిస్థితులను పరిశీలిస్తున్న ప్రభుత్వం చేనేత పరిశ్రమకు కావలసిన నూలును సరసమగు ధరలకు సప్లయి చేయించుటకు తగిన చర్యలను తీసుకొనకపోవుట దురదృష్టమని చెప్పకతప్పదు

నూలుధరల సమస్య

చేనేత పరిశ్రమకు నూలు సప్లయి సమస్యతోబాటు నూలు ధరల సమస్య కూడా అపరిష్కృతంగా నిలచివున్నది మిల్లులలో కిడుసునుండి సరాసరి బట్టవుత్పత్తినూలుచేరుతున్నందున నూలును చుట్టుట, కట్టుట, చేర్చుగా కట్టుట, రవాణా చార్జీలు, మధ్య వర్తకుల లాభాలు, ఇతర ఖర్చులను మిల్లుదారు భరించనవసరములేదు ఈ ఖర్చుల లేడాను చేనేతవారు ఇంచుమించు 20 శాతం భరించవలసి వస్తున్నది

చేనేతబట్టకు,మిల్లుబట్టకు గల ధరల తేడాకు ఈ అదనపు ఖర్చులు ప్రధాన మైన కారణము ఈ తేడాను సర్దుబాటు చేయుటకై మిల్లులు వుపయోగించు నూలుపై ఈ తేడా మేరకు పన్ను విధించి, రాబడిని చేనేతవారికి సప్లయి కాబడు నూలు ధరలను తగ్గించుటకు వినియోగించాలని చేనేతవారు కోరుతున్నారు చేనేత ప్రతినిధులు, మిల్లు యజమానుల, అయిదు రాష్ట్రాల ప్రభుత్వ ప్రతినిధులతో 1959 లో మద్రాసులో చేనేత సమావేశం జరిగింది మిల్లులు వుపయోగించు నూలుపై పన్నును విధించాలని ఈ సమస్య కూడా తీర్మానించింది

ఇంతేగాక చేనేతవారికి సప్లయి కాబడు నూలు ధరలు మిల్లు యజమానుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడియున్నవి 1959 జూలైనుండి నూలు ధరలు విపరీతంగా పెరిగిపోయినవి

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 8

(మధ్యాహ్నం గం 1 వరకు)

బంగారం		
మేలిమి పాట్లా	141	8 0
మూసు	141	0 0
నవరసు	95	0 0
కెండి 100 తులములు	242	0 0
1 తులము	2	8 0
ధాన్యం (కొత్తవి)		
24 నెంబరు	రు 27	0 0
వంకసన్నాలు	25	8 0
12 నెంబరు	24	12 0
అక్కుళ్లు	24	8 0
కుసుమ	,,	
బియ్యం (కొత్తవి)		
24 నెంబరు	61	0 0
వంకసన్నాలు	59	0 0
12 నెంబరు	58	0 0
అక్కుళ్ళు	57	0 0
కుసుమ	,,	
అపరాలు		
మినుములు (100 కి)	49	0 0
కందులు ,,	82/-86	0 0
నల్లపెసలు[మాగాణి] (100 కి)	48	0 0
పచ్చపెసలు 280 ,,	49	0 0
పచ్చపెసలు (మెట్టది) ,,	49/-50	0 0
శనగలు (దేశవాళి)	47	12 0
,, (పంజాబ్)	44	8 0
ధనియాలుకొత్తది(40కి)	88-/88	8 0
ఉలవలు (100 కి	87 8 0	88 8 0
ఆముదాలు (75 కి)	48	0 0
పంచదార(తయారీదారు)	118	2 6
కొబ్బరినూనె డజ్జా	45	0 0
వెల్లుల్లి మణుగు	5	0 0
బెల్లం 8 2 0	4	8 0
మిర్చి 10 కి(కొత్త)	18	0 0
నీరుల్లి (10కి) ,,	1	4 0
చింతపండు (10కి)	7 0 0 11	0 0
నువ్వులనూనె ,,	28	0 0
వేరుశనగపప్పు 177 పౌ.		
జగ్గయ్యపేట	79	8 0
కోదాడ	79	8 0
వేరుశనగ నూనె (10 కి)	20	8 0
కేజీ 160 పౌనులు	38 14 0	
కొబ్బరికాయలు1000225/-	280	0 0
సుంకులు 100	172	0 0
డిటో పార్సెల్లు	166	0 0
కర్రపుడు 2 వ పట్టు	18	0 0
,, 3 వ పట్టు	15	0 0

శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు

(ఆంధ్ర చేనేత కాంగ్రెసు అధ్యక్షులు)

సెలకొల్పుకొనుటతప్ప మార్గాంతరము లేదని చేనేతవారు భావించారు ఈ నిర్ణయము సాహసోపేతమైనది అయి నప్పటికీ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులూ, కష్టాలూ ఈ ఆశేష పూరితమైన నిర్ణయాన్ని ప్రేరేపించినవి

ఆంధ్రచేనేత పారిశ్రామిక సంఘం ప్రాథమిక చేనేత సహకార సంఘాల వాటా ధనంతో 65 లక్షల రూపాయల పెట్టుబడితో సహకార పద్ధతిపై మొదటి నూలు మిల్లును 4-8-51 న గుంటూరు జిల్లాలో నెలకొల్పింది ఈ మిల్లు 16500 కదుళ్లతో నెలకు 750 బేళ్ళ నూలును వుత్పత్తి చేస్తున్నది కదుళ్లను 25000కు పెంచుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి

హైద్రాబాదులో 14-10-57 న రెండవ సహకార నూలు మిల్లు రిజిష్టరు అయినది ఈ మిల్లులో నూలు ఉత్పత్తి కొద్ది కాలములో ప్రారంభము కాగలదు గుంతకల్లు, హైదరాబాదు మిల్లులలో ముడుగు నూర్లు మాత్రం తయారు కాగలవు సన్ననూళ్ల ఉత్పత్తికి వీరాలలో 1-11-57 న మరొక సహకార నూలు మిల్లు రిజిష్టరు కాబడినది ఈ మిల్లుకు 45 లక్షల రూపాయలు ఖర్చు కాగలదు గుంతకల్లు నూలుమిల్లు అనుభవముతో సహకార నూలు మిల్లులను నెలకొల్పుకొను విషయమున చేనేత వారు నిరుత్సాహాన్ని పొందుతున్నారు పెట్టుబడిదారులు 50 సంవత్సరాలకు ముందు దపకగా నూలు మిల్లులను నెలకొల్పుకొన్నారు యుద్ధకాలములో విశేషముగా లాభాలను ఆర్జించి, స్థిరమైన రిజర్వులను ఏర్పరచుకొన్నారు ఇదివరకటికంటే మూడురెట్లు ఎక్కువ పెట్టుబడితో ఈనాడు నెలకొల్పబడుతున్న మిల్లులు పాతమిల్లుల పోటీని తట్టుకొనలేక పోతున్నవి

పెట్టుబడుల లోపం

ఈ పోటీకి సంబంధించిన ఇబ్బంది ఇలావుండగా, పెట్టుబడిసమస్యకూడా పారిశ్రామికులను నిరుత్సాహ పరుస్తున్నది ఆంధ్రదేశమున అయిదు లక్షల చేమగ్గాలు వున్నవి ఈ మగ్గాలకు నెలవారీ 50 వేల నూలు చేర్పు కావలయున్నవి ఈ నూలును చేనేతవారికి సప్లయి చేయుటకు నెలవారి చేయి చేర్పును వుత్పత్తి చేయగలమిల్లులు 50 కావలసియున్నవి మిల్లు ఒక్కింటికి కనీసము 75 లక్షల రూపాయల పెట్టుబడి కావలసియున్నది, 50 నూలు మిల్లులకు పెట్టుబడిని సమకూర్చుకొని వాటిని చేనేతవారు స్థాపించుకొనగలుగుట అసాధ్యమైన కార్యక్రమము సహకార నూలు మిల్లులను నెలకొల్పుకొని నూలుసప్లయి, ధరల సమస్యలను పరిష్కరించుకొనగలుగుట అడియాస అని చేనేతవారు నేడు అభిప్రాయపడుతున్నారు.

నూలు మిల్లుల జాతీయ

అయితే చేనేత పరిశ్రమను ఎదుర్కొంటున్న నూలు సమస్యా పరిష్కారానికి మార్గాంతరం ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానంపై నేడు ఈ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడియున్నది

చేనేత పరిశ్రమ, దేశ ఆర్థిక భాగ్యానికి కీలక పరిశ్రమ రెండుకోట్ల మంది ప్రజలకు చేనేత బ్రతుకుదెరువును కలిగిస్తున్నది దేశంలోని యంత్ర పరిశ్రమలు అన్నిటిపై ఆధారపడియున్న వారి సంఖ్య ఒక చేనేతిపై ఆధారపడియున్నవారితో సరితూగగలదు ఇంకా లక్షలాది ప్రజలకు దారి చూపించగలుగు శాహత్తు ఈ పరిశ్రమకు మాత్రమే ఉన్నది. ఈ పరిశ్రమ తన మైనదే దీనిపై ఆధారపడియున్న శ్రమజీవులకు చూపగలుగు ఇతరవృత్తులు లేవు పారిశ్రామికులు నిరుద్యోగులైతే దేశం సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వుంటుంది ఈ పరిస్థితులను బట్టి చేనేత పరిశ్రమ క్షేమానికి తోడ్పడు నూలు సమస్యను జాతీయ సమస్యగా ప్రభుత్వం గుర్తించి విశాల దృక్పథంతో పరిష్కరించవలసివున్నది

దేశ ఆర్థికపు వ్యవస్థను బలపరచు నట్టియు, ప్రజా సౌభాగ్యానికి తోడ్పడునట్టియు, కీలక పరిశ్రమలను ప్రభుత్వమే స్వయంగా నెలకొల్పుతున్నది కొన్నింటిని జాతీయం చేస్తున్నది నూలుసమస్యను పరిష్కరించుటకై నూలు మిల్లులను జాతీయంచేయుటతప్ప వేరొకమార్గం లేదు ఒక జాతీయపరిశ్రమ క్షేమానికి తీసుకొనవలసిన ఈ చర్య ఎంతమాత్రం తీవ్రమైనదికాదు

నష్టపరిహారం అవసరంలేదు

మనదేశంలో 191 నూలుమిల్లులు వున్నవి (వడకడం, నేయటం రెండూ కల్గిన మిల్లులు శాక —సరి॥) ఇందు 109 నూలుమిల్లులు ఒక మద్రాసు రాష్ట్రంలో నే వున్నవి ఆంధ్రప్రదేశ్ లో11మిల్లులుమాత్రమేవున్నవి ఈ మిల్లులు అన్నీ తమ పెట్టుబడులకు ఎన్నో రెట్లు లాభాలను పొందివున్నవి తమ అధికలాభాలతో పెట్టుబడిదారులు కొత్త నూలుమిల్లులను నెలకొల్పుకొన్న సందర్భాలుకూడా అనేకం వున్నవి పెట్టుబడులను మించి ఎన్నో రెట్లు లాభాలను సంపాదించుకొన్న ఈమిల్లులను జాతీయంచేసినందుకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇవ్వవలసిన అవసరం లేదు నూలుమిల్లులను జాతీయంచేసిన నాడే చేనేతపరిశ్రమకు నూలుసమస్య అంతరించగలదు



ఖమ్మంజిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ వి మల్లికార్జునరావుగారు



ఖమ్మంజిల్లా విద్యార్థి సంఘ కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ కె రాఘవయ్యగారు

పుంగనూరు తాలూకాలో బంజర్ల పంపకంలో పేదలకన్యాయం

పుంగనూరు, ఫిబ్రవరి 5

చిత్తూరు జిల్లా పుంగనూరు తాలూకాలో బంజరు భూములు లెక్కువగా వున్నవి ప్రస్తుతం అప్లైన్ మెంటూ బంజర్ల పంపకం మూ జరుగుతున్నది. గ్రామాధికారులు భూమి పంపకం జరుగుచున్నదన్న విషయమును గుట్టుగా వుంచుతున్నారు

అదీ గాక దరఖాస్తు దారులు తమ మహజర్లలో ఏ నెంబరులో బంజరు వుందునదీ తెలియచేయవలయునని రెవెన్యూ అధికారులు అంటున్నారు ఏమీ తెలియని పేద వ్యవసాయకూలీలకు బంజరు భూముల నెంబర్లు తెలుసుకొన వీలు లేకున్నది వీరు గ్రామకరణములను అడిగినా తెలియచేయకున్నారు ఈ తాలూకాలో పాలవరకు పేదలకు పొసము అరిగి భూము లుండునాడో భూములనుసంపాదించుకొంటున్నారు ఏ ఏ గ్రామాలలో ఏ ఏ నెంబర్లలో బంజరుభూము లుండునదీ పట్టీతయారు జేసి తాలూకా కార్యాలయం నోటీసు బోర్డుపై కట్టడం ఎంతైనా అవసరమై యున్నది (వి వి)

కల్లుగీతలైసెన్సులు. సంఘాల కర్తవ్యం

ఏలూరు, ఫిబ్రవరి 5

పశ్చిమగోదావరిజిల్లా కల్లుగీత కార్మిక సంఘం తరపున అధ్యక్షులు శ్రీ జుత్తిక మారియ్య, కార్యదర్శి శ్రీ జక్కంశెట్టి వెంకటరావు, శ్రీ ఎస్ ఆర్ దాట్లగారలు మొన్న జిల్లా ప్రొహిబిషను ఆఫీసరును కలుసుకొని సీజను ప్రారంభమైనందున లైసెన్సులేక గీతకార్మికులు కంగారు పడుతున్నారనీ, ప్రస్తుతం కర్తవ్యమేమిటనీ విన్నవించారు

రూపాయిబిళ్ళ అంటించి సొసైటీ అధ్యక్షులు వెంటనే గతంలో వలెనే లైసెన్సులు పూర్తి చేసి పంపినచో త్వరలో లైసెన్సులు యివ్వగలమని వారు చెప్పారు

కాన సొసైటీల అధ్యక్షులు తక్షణం కదలి లైసెన్సులు పూర్తిచేసి దరఖాస్తు ఫారములన్నీ ఏకకట్టగా రిజిష్టరు పోస్టులో జిల్లా 'ప్రొహిబిషను ఆఫీసరు, ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా' అడ్రసుకు పంపాలి

ఏసంఘ అధ్యక్షులూ స్వయంగా ఏలూరు వెళ్ళ నక్కరలేదు లైసెన్సు రిజిష్టరుచేసి గీత ప్రారంభించ వచ్చును అ లైసెన్సులు తిరిగి సబ్ యిన్స్పెక్టరుల ద్వారా వారి వారికి అందజేసి చెట్లకు గుర్తు చేస్తారు

లైసెన్సు దరఖాస్తు ఫారములు జిల్లా కల్లుగీతకార్మిక ఫెడరేషను ఆఫీసు నిడదవోలులో దొరుకుతాయి

జిల్లాలో నూతనంగా ప్రొహిబిషన్ డిపార్టుమెంటు ప్రభుత్వంలోగడప్రకటన ప్రకటన కినుగుణ్యంగా ఫిబ్రవరి 1 నుండి ఏర్పాటయింది జిల్లాకు మొత్తంగా జిల్లా ప్రొహిబిషను ఆఫీసు ఏలూరులో యుంటుంది జిల్లా అంతా మూడుసర్కిల్స్‌గా1 ఏలూరు, తాడేపల్లిగూడెం, నరసాపురం) విభజించారు మూడుచోట్ల యిన్‌స్పెక్టర్లుంటారు

జిల్లాను మొత్తం 14 సబ్ ఏరియాలుగా విభజించారు ఒక్కొక్క సబ్ ఏరియాకు ఒక సబ్ యిన్‌స్పెక్టరు కొంత మంది స్టాఫు వుంటారు అని ఏలూరు, భీమడోలు, చింతలపూడి, కామవరపుకోట, తాడేపల్లిగూడెం, పెంటపాడు, కొవ్వూరు, నిడదవోలు, తణుకు, పెనుగొండ, నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఆకివీడు ఇవి త్వరలో పని ప్రారంభిస్తాయని కల్లుగీత కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ జక్కంశెట్టి వెంకట్రావు గారు తెలుపుతున్నారు

ఉపాధ్యాయుల జీతం బకాయిలు

సంతనూతలపాడు, ఫిబ్రవరి 5

ఉపాధ్యాయుల జీతంబకాయిలపై డి పి ఐ హైదరాబాదు వారికి, సంతనూతలపాడు సమితి ఉపాధ్యాయ సంఘము తరపున 116 మంది టెలిగ్రాములు యిచ్చారు

సంతనూతలపాడు సమితి ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించని కారణం ప్రభుత్వంపండు విడుదల చేయకపోవడమే గాని, సమితి అధికారుల లోపంమాత్రం కాదని సమితి ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ప్రభాకరరావుగారు వ్రాస్తున్నారు

పల్నాడుతాలూకా వ్యవసాయశాఖాధికారి

జాలకల్లు, ఫిబ్రవరి 5

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా వ్యవసాయశాఖ ఆఫీసులో 9 నెలల నుండి ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు లేరు డిమాన్ స్ట్రేటరును 1960 మే నెలలో బదలీచేశారు అప్పటినుండి పత్తెనపల్లి డిమాన్‌స్ట్రేటరు ఇన్‌ఛార్జీ ఆఫీసరుగావుంటూ నెలకు ఒకసారి గురజాలకు (తాలూకా వ్యవసాయ శాఖా ఆఫీసు) వచ్చిపోతూవుంటారు ఇందువల్ల రైతులకు ఎంతో యిబ్బందిగావుంది.

'నిరాయుధీకరణ అంటే సైనిక స్థావరాల రద్దుకూడా'

ఢిల్లీ విద్యార్థులసభలో శ్రీకృష్ణమీనన్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

సంపూర్ణ నిరాయుధీకరణ ఒక్కటే ప్రపంచశాంతిని సాధించడానికి మార్గం అని భారత రక్షణశాఖమంత్రి శ్రీవి కృష్ణమీనన్ నేడిక్కడ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు నిరాయుధీకరణ అంటే సైనిక స్థావరాలను తీసివేయడంకూడా నని ఆయన అన్నారు

"సంపూర్ణ నిరాయుధీకరణయిప్పుడే సాధించడం సాధ్యంకాక పోవచ్చు ఒకసారి దానివిషయంలో అంగీకారం కుదిరితే దానిని అమలు పరచడానికి నాల్గయిదు సంవత్సరాలు పట్టవచ్చు" అని ఆయన అన్నారు ఇంకా ఇలా అన్నారు

"సంపూర్ణ నిరాయుధీకరణకు ప్రపంచం ? ప్పకుంటే, దీనిని అమలు చేయడానికి తనిఖీ, కంట్రోలు సాధ్యమవుతాయి

అణుశక్తిని కనిపెట్టడంలో ఒక అంతూదరీలేని స్థితికి నేడు ప్రపంచం వచ్చింది అణ్వాయుధపాటవాన్ని పెంచుకోవడంకోసం అణుశక్తిని కల్గివున్న రాజ్యాలుతమ లోతాము పోటీపడుతున్నాయి అణుయుద్ధం జరిగితే పరాజయం పొందినవారు విజయంపొందిన వారుఅంటూ ఎవరూ మిగలరు ఇదంతా గమనించిన మీదట అణ్వాయుధాల నిరుపయోగాన్ని ప్రపంచం గ్రహించుకుంటున్నది అంతేకాదు ఏదేశమూ నేడుతనసైన్యాన్ని బలప విధాన విస్తరణకుగాని, ఆర్థిక ప్రయోజనాలకుగాని, సిద్ధాంత ప్రయోజనాలకుగాని ఉపయోగించే అవకాశాలు లేవు అందుచేత ఇటువంటి పరిస్థితులలో అన్నిరకాల సైన్యాలను నిషేధించుకతప్పదు ప్రపంచం పూర్తిగా నిరాయుధం కావాలి

నిరాయుధీకరణ జరిగేటప్పుడు ఏ దేశమూ తన పోరాటశక్తిని ఒక్కుమ్మడిగా పోగొట్టుకొనవలసరంలేకుండా, ఒకరిది పైచేయి మరొకరిది క్రింది చేయిగాకుండా తగు రక్షణలుండవలసిందే నిరాయుధీకరణ అంటే స్వదేశంలోగాని, విదేశాల్లోగాని సైనిక స్థావరాలు తీసివేయవలసిందే"

కృష్ణాజిల్లా మైలవరం పంచాయతీ సమితి ఆధ్వర్యమున మైలవరంలో జనవరి 30, 31 వ తేదీలలో జాతీయ ఉత్సవములు జరిగాయి.

పిల్లలకు నిర్బంధవిద్య

కేంద్రమంత్రి శ్రీ దాతార్ వివరణ

హైద్రాబాదు, ఫిబ్రవరి 8

మూడో ప్రణాళిక కాలంలో ఒక నిర్ణీత వయస్సులపిల్లలకు నిర్బంధ విద్యను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ బి యన్ దాతార్ నేడిక్కడ అన్నారు

భారతసేవాశ్రమ సంఘం ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు

పశ్చిమ బెంగాల్ కు చెందిన స్వామీ ప్రణవానంద్ జీ ఈ సంఘాన్ని ఏర్పాటుచేశారు ఈసంఘం స్థాపించి ఇప్పటికి అర్ధ శతాబ్దం గడిచింది ప్రస్తుతం సంఘం అనేక సాంఘిక కార్యక్రమాలను నిర్వహించుతున్నది ఈ సంఘానికి భారతదేశ మంతటా శాఖలున్నాయి

గతంలో సన్యాసులు సంఘానికి గొప్పసేవ చేశారని, భవిష్యత్తులోకూడా వారు మానవసేవపట్ల కేంద్రీకరించడం చాల సంతృప్తి కలిగించుతున్నదని శ్రీ దాతార్ అన్నారు

తాము నిర్వహించే పాఠశాలలోని విద్యార్థులకు మంచి స్వభావాన్ని సన్యాసులు కలిగించాలని శ్రీ దాతార్ అన్నారు

హరిజన అభివృద్ధికి సంఘం చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు

అంతకుముందు మంత్రి స్వాగతం చెబుతూ, సంఘ కార్యక్రమాలను గురించి సంఘ కన్వీనర్ స్వామీబుద్ధానంద వివరించారు

ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ శ్రీ ఆర్ యన్ ఛటర్జీ వందన సమర్పణ చేశారు

మహారాష్ట్ర భూకమతాల గరిష్ట పరిమితి బిల్లులో చెరకు తోటలను మినహాయించే నిబంధన లేకపోవడం చాలా అంతర్జాతీయకరంగా ఉన్నదని కలకత్తాలోని భారత పంచదారమిల్లు యజమానుల మహారాష్ట్ర ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించారు.

సోషలిస్టు పోటీని పెంచుటలో సోవియట్ కార్మికసంఘాల పాత్ర

మాస్కో, ఫిబ్రవరి 5

ప్రజల్లో సోషలిస్టుపోటీని ప్రోత్సహించడం ద్వారా, ఉత్పత్తి సంఘాల కార్యకలాపాలను జరిపించుటద్వారా ఉత్పత్తిపై ప్రజా అజమాయిషీని పెంపొందజేయటం ద్వారా సోవియట్ కార్మిక సంఘాలు సోషలిస్టు ఉత్పత్తి నిర్వహణలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నాయి

సోవియట్ దేశ కార్మికసంఘాల్లో ఐదుకోట్ల యాభైలక్షల మంది ఫ్యాక్టరీ కార్మికులు, కార్యాలయోద్యోగులు, ప్రవీణులు సభ్యులుగా ఉన్నారు దేశంలోని ప్రజాసంఘాల్లో అన్నిటికంటే పెద్దవి కార్మిక సంఘాలే

సోవియట్ కార్మికసంఘాలు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో ఒక మహత్తరశక్తిగా రూపొందాయి ఒక కోటి ఇరవై లక్షలుమంది అగ్రశ్రేణి కార్మికులు, ప్రవీణులు, నూతన యంత్రాలను, సాంకేతిక పద్ధతులను కనిపెట్టినవారు కార్యాలయోద్యోగులు కార్మికసంఘ కార్యకర్తల్లో ఉన్నారంటే అవి యెంతటి శక్తివంతమైనవో అర్థం చేసుకోవచ్చును

ఇప్పుడు కార్మిక సంఘాలకు ఎక్కువ హక్కులు యివ్వబడ్డాయి వాటి కార్యకలాపాలు మరింతవిస్తృతం చేయబడ్డాయి ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో మరింత యెక్కువగా పాలొంటున్నాయి

సోవియట్ పరిపాలనా కాలంలో కార్మిక సంఘ సభ్యుల సంఖ్య 80 రెట్లు పెరిగింది 1917 లో రష్యాలో కార్మిక సంఘాల్లో 6,93,000 మంది సభ్యులు మాత్రమే ఉంటుండేవారు

బడ్జెట్ కేటాయింపులు

1960 సోవియట్ దేశ బడ్జెట్‌లో ప్రభుత్వ సాంఘిక భీమాకోసం 7,000 కోట్ల రూబుళ్ళకుపైగా కేటాయింపబడ్డాయి ఈ మొత్తంలో అత్యధిక భాగం కార్మికులకు, కార్యాలయోద్యోగులకు ఆరోగ్య, విశ్రాంతి, సౌకర్యాలను కల్పించటంకోసం, పెన్షను యివ్వటంకోసం, బాలసంక్షేమసంస్థలను నడపటంకోసం, గ్రామీణప్రజలకు సంబంధించి పోషక ఆహారాన్ని సరఫరా చేయటంకోసం వినియోగింపబడ్డది

కార్మికులు ఆరోగ్య కేంద్రాల్లో, విశ్రాంతి గృహాల్లో వారి సెలవులను గడపేందుకుకార్మిక సంఘాలేఏర్పాట్లు చేస్తాయి కార్మికసంఘాలు దేశంలో మొత్తంమీద 895 ఆరోగ్య కేంద్రాలనూ 581 విశ్రాంతి గృహాలనూ నడుపుతున్నాయి వీటిలో సాలీనా 67,20,000 మంది శ్రామిక ప్రజలు తమ సెలవులను గడుపుతున్నారు

కార్మిక సంఘ నిధులతోనే 5,750 బాలసంఘ శిబిరాలు నడుపబడుతున్నాయి గత సంవత్సరం వేసవిలో 86,20,000 మంది బాలలు తమ సెలవులను యీ శిబిరాల్లో గడిపారు

కార్మిక సంఘాలకు 28,560 గ్రంథాలయాలున్నాయి వాటిలో 16 కోట్ల 75 లక్షల గ్రంథాలు ఉన్నాయి 1918 లో రష్యాలోని మొత్తం గ్రంథాలయాల్లో ఉన్న గ్రంథాల సంఖ్య కంటే యిది 18 రెట్లు అధికం కార్మికసంఘ గ్రంథాలయాల్లో 1 కోటి 80 లక్షల మంది చందాదారులు ఉన్నారు

కార్మిక సంఘాలచేత నడుపబడుతున్న 19 వ్యాయామ క్రీడా సంస్థల్లో ఒకకోటి ఐదు లక్షలమంది సభ్యులున్నారు గడచిన ఒలింపిక్ పోటీల్లో సోవియట్ కార్మిక సంఘాలకు చెందిన క్రీడాకారులు 28బంగారు పతకాలనూ, 13 వెండి పతకాలనూ, 19 కంచు పతకాలనూ గెలుచుకున్నారు 88 ప్రపంచ రికార్డులనూ 97జాతీయరికార్డులనూ అధిగమించారు

తేనెలు

###

'ఆహార ధరలను అదుపులో పెట్టాలి'

విశాఖపట్నం జిల్లా తృతీయ మహిళా మహాసభ తీర్మానం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8

ఆకాశాన్నంటుతున్న ఆహార వస్తువుల ధరలను అదుపులో పెట్టాలనీ, వాటిపై పన్నులుతగ్గించాలనీ, పేదలకు సదుపాయం కలిగే విధంగా పన్నుల విధానం మారాలనీ ఈనెల 4, 5 తేదీల్లో విశాఖపట్టణం తాలూకా కణితి బ్లాక్‌లోని గుల్లపాలెం గ్రామంలో జరిగిన జిల్లా తృతీయ మహిళా మహాసభలో తీర్మానించారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వచ్చిన వేధాభిప్రాయాల కారణంగా మహిళా సంక్షేమానికై కృషిచేసే ప్రాజెక్టు ఇంప్లిమెంటింగ్ కమిటీల రద్దువలన యేర్పడిన మహిళా నిరుద్యోగంపట్ల సభ వారు ఆందోళనను వ్యక్తపరచుతూ ఈ నిరుద్యోగాన్ని తొలగించడంతోపాటు యింటిపనులు చూచుకుంటూ తీరిక కాలంలో సంపాదన చేసుకోడానికి వీలుగా గృహపరిశ్రమలను నెలకొల్పాలని ఆ విధంగా పూర్తి, పాక్షిక నిరుద్యోగాన్ని అంతమొందించాలని తీర్మానం తీర్మానంలో కోరారు.

రెండు రోజులపాటు జరిగిన యీ మహాసభకు 4 మునిసిపల్ పట్టణాలనుండి 17 బ్లాకులలోని 18 గ్రామ యూనిట్లనుండి 75 మంది ప్రతినిధులు హాజరైనారు. జిల్లా మహిళా సంఘ సభ్యత్వం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు విస్తరించి యీ నాటికి 2000 అయిన ప్రోత్సాహకర వాతావరణంలో యీ సభ జరిగింది.

ప్రతినిధుల సమావేశాలకు జిల్లా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి వైదాడ ధర్మరాం అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి యం సన్యాసమ్మగారు కార్యదర్శి నివేదిక సమర్పించారు. రాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలు డా॥ జె వి లక్ష్మిగారు, జిల్లా అసిస్టెంట్ మహిళా సంక్షేమాధికారిణి కుమారి రుక్మిణీదేవిగారు, అమెతో వచ్చిన వివిధ బ్లాకుల విస్తరణాధికారిణులు మహాసభ కార్యకలాపాలలో అన్ని దశల్లోనూ ప్రత్యక్షంగా పాల్గొనడం ప్రతినిధులకు అనుభవాన్ని ఉత్సాహాన్ని కలిగించింది. జిల్లాసంఘ కార్యకలాపాలను యింకా విస్తృత పర్చాలన్న కృతనిశ్చయంతోనూ, విశ్వాసం - సందేహోత్సాహంతోనూ ప్రతినిధులు తిరిగి వెళ్ళారు.

రెండవ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగసభకు కుమారి రుక్మిణీదేవిగారధ్యక్షత వహించారు. శ్రీమతి వైదాడ ధర్మరాంగారు ఆహ్వాన సంఘం తరఫున సభికులకు స్వాగతం చెప్పారు. జిల్లా మహిళాసంఘ కార్యదర్శిని యం సన్యాసమ్మగారు జిల్లా సంఘ కార్యకలాపాలను తెలుపుతూ, డా॥ జె వి లక్ష్మిగారు మహాసభ చేసిన తీర్మానాన్ని వివరిస్తూ ప్రసంగించారు. రుక్మిణీదేవిగారు తమ అధ్యక్షోపన్యాసంలో మహిళా సంక్షేమానికి పంచాయతీ సమితుల కేటాయింపులను సద్వినియోగ పరచుకోగలనీ, ముఖ్య సేవిక, గ్రామసేవికలకు సహాయాన్ని పొందమనీ మహిళా సంఘ సభ్యురాండ్రను కోరారు. గ్రామానికొక మహిళా సంఘాన్ని స్థాపించమని ఉద్బోధించారు. అనంతరం బాలికలచే నాట్య, లలితసంగీతప్రదర్శనలు, శ్రీమతి లక్ష్మీ వల్లభన్ గారిచే 'ఎరుకలసాని' వేష ధారణ, బాలసంఘ సభ్యులచే 'ఎవరు దొంగ' నాటిక ప్రదర్శన జరిగాయి.

కణితి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి వర్సింగరావుగారు బహిరంగసభకు హాజరైనారు.

ఫిరోజ్‌గాంధీ, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, శ్రీ కృష్ణమిశ్రాల స్మరణార్థానికి సంతాపం తెల్పుతూ తీర్మానించారు.

గ్రామానికొక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలనీ, వాటిలో ఉపాధ్యాయులుగా మహిళలనే నియమించాలని ఆదిధంగా మహిళా నిరుద్యోగం నిర్మూలించడంతోపాటు, బాలికలకు ప్రాథమిక దశలో నిర్బంధోచిత విద్యకు ఇతోధికావకాశాలు కల్పించాలని కోరుతూ తీర్మానించారు.

ప్రతి 10 వేల జనాభాకు ఒకటి చొప్పున మంత్రిసాని నర్సుతో కూడిన ప్రసూతి కేంద్రాల నేర్పాటులని, పూర్తి జీతంపై 8 నెలల ప్రసూతి సెలవు, స్త్రీలకు సమానమైన పనికి సమానమైన జీతం, యివ్వాలనీకోరారు.

వరకట్ను నిషేధపు బిల్లు ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ, దానిని త్వరలో చట్టం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వ్యభిచార నిర్మూలకు గట్టిచర్యలు గైకొంటూ, అబలాక్రమాల, వితంతు శరణాలయాల సక్రమ నిర్వహణకు, విస్తృత కార్యనిర్వహణకు ప్రోత్సహించే చర్యలు గైకొనాలని కోరారు.

అసెంబ్లీ, పార్లమెంటులో మహిళలకు ఇతోధిక ప్రాతినిధ్యం వుండాలనే అభిప్రాయం వెల్లడించారు.

జిల్లా మహిళా సంఘానికి తిరిగి అధ్యక్షురాలుగా శ్రీమతి వైదాడ ధర్మరాం గారిని, కార్యదర్శిని గాత్రీ సత్యం సన్యాసమ్మగారిని, మరొక పదముగ్గురితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

హైద్రాబాద్ సహకార కేంద్ర సమితి ఎన్నికల్లో అక్రమాలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 6

హైద్రాబాద్ సహకార కేంద్ర సమితి మేనేజింగ్ కమిటీ ఎన్నికల్లో జరిగిన అక్రమపద్ధతులను నిరసిస్తూ సహకారోద్యమంలో ప్రముఖులైన వారే అక్రమాలకు పాల్పడటాన్ని ఖండిస్తూ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ కోదాటి నారాయణరావు, శ్రీ జి హనుమంతరావు (మాజీ ఎం ఎల్ సి), శ్రీ రాయల వీరయ్య, శ్రీ రాకేళ్ళ సత్యనారాయణ (గోకేపల్లి) గార్లు ఇటీవల ఒక ప్రకటనచేశారు.

ఆందులో యిలావుంది

"సమావేశంలోనికి సభ్యులు కాని వారు చొచ్చుకువచ్చి వున్నారనీ, ప్రతినిధుల కార్డు లివ్వటంలోనే విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారనీ అధ్యక్షులు శ్రీ మాధవరావు అన్వారీగారికి తెలిపినా తగిన గట్టిచర్య తీసుకోలేదు. ఓటింగ్ సమయంలో కేవలం విజ్ఞప్తి చేసినంత మాత్రాన సభ్యులు కాని వారెవరూ బయటికి పోలేదు. అధ్యక్షులు అన్వారీ కూడా అధ్యక్షత స్థానానికి ఒక అభ్యర్థి కనుక ఎన్నిక సమయంలో అధ్యక్షులుగా వ్యవహరించిన శ్రీ చొక్కారావుగారు నియమావళి ప్రకారం 25 మంది సభ్యులు బ్యాలెట్ పద్ధతిని కోరినా నిరాకరించారు. పైగా అన్వారీ గారు ఉపసంహారంతో సిద్ధపడినాదానినిరూల్ బౌట్ చేశారు.

తర్వాత ఉపాధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నిక సమయంలో అన్వారీ గారు లేనందున ఉపాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావుగారు అధ్యక్షత వహించవలసివున్నా, చొక్కారావుగారి అధ్యక్షత కేవలం అధ్యక్షుని ఎన్నికకు మాత్రమేనని తెల్పినా కూడా నిరాకరించి శ్రీ కొక్కిరెడ్డి, శ్రీ అచ్యుతరెడ్డి (తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు) గార్లు సభనుంచి వెళ్ళిపోయారు. తర్వాతి శ్రీ కోదాటి అధ్యక్షత వహించి ఉపాధ్యక్షుని ఎన్నిక జరిపించారు.

ఆ తర్వాత ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ వెంకటస్వామిగారు సభాధ్యక్షతను స్వీకరించి సభను వాయిదా వేశారు.

ఈ విధంగా కేవలం హాస్యభాజనంగా సహకార సమితి ఎన్నికలను తయారుచేసిన పనికి ప్రముఖులై, బాధ్యతాయుత స్థానంలో వున్నవారే కారకులు కావటం విచారకరం, దీన్ని అందరూ గర్హించాలి."

చినకాకాని-ఎక్స్‌టెన్షన్ బ్లాక్ ప్రారంభోత్సవం

చినగ్రాక, ఫిబ్రవరి 8

నెల్లూరుజిల్లా చినగ్రాక బ్లాకు ప్రారంభోత్సవం మొన్న సాయంకాలం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారి అధ్యక్షతన జరిగింది. కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు.

కావలి శాసన సభ్యులు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారు జాతీయ పతాకను ఆవిష్కరించారు.

చినగ్రాక బ్లాకు ప్రతినిధియైన శ్రీ గొట్టిపాటి కొండయ్యగారు స్వాగతము చెప్పారు.

తదనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు నలమోతు చెంచురామానాయుడు, ఆనం సంజీవరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, ఆనం వరసారెడ్డి మొదలైనవారు వుపన్యసించారు.

తర్వాత చినగ్రాక బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ దామూ చెంచయ్యగారు మాట్లాడుతూ, ప్రణాళికలు విజయవంతము కావాలన్నా, పంచాయతీరాజ్యం సక్రమంగా నడవాలన్నా అన్ని వర్గాల ప్రజల సహకారం కావలసివుందన్నారు.

బహిరంగసభకు సుమారు 3000 పైచిలుకు ప్రజలుహాజరయినారు. సభానంతరం "మనుచరిత్ర రాజు" బుర్రకథ, ప్రగతి ఆర్ట్ థియేటర్సు, నెల్లూరివారు "బంగారుభూమి" అను నాటకం ప్రదర్శించారు. బి డి ఓ వందన సమర్పణముతో సమాప్తమయింది.

సాయంకాలము వచ్చిన ప్రజలందరికి తేనీటిందు ఏర్పాటుచేశారు. (బి బి)

ఇటీవల జరిగిన ఖమ్మంజిల్లా విద్యార్థి మహాసభలో నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు ప్రసంగిస్తున్నదృశ్యం

నూజివీడు సాహితీ కళా సమితి ప్రారంభోత్సవం శ్రీ కోరాడకు సన్మానం

నూజివీడు, ఫిబ్రవరి 6

నూజివీడు సాహితీ కళాసమితి ప్రారంభోత్సవం ప్రత్యేకంగా అలంకరింపబడిన "శ్రీపాదనగర్"లో ఈ నెల 5 వ తేదీన జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ నూరి కృష్ణమూర్తిగారు అధ్యక్షతవహించారు. సుమారు మూడువేల మంది సభలో పాల్గొన్నారు.

ప్రారంభకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ('విశాలాంధ్ర' సంపాదకులు) ఉపన్యాసకులు, నాట్యాచార్య శ్రీ బి వి నరసింహారావు, శ్రీ యర్రోజు మాధవాచార్య (ఆంధ్ర నలంద కార్యదర్శి) గార్లు వేదికనలంకరించారు.

సమితివారు నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుగారికి సన్మానపత్రం సమర్పించి దుశ్శాలువనుధరింపజేశారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ కోరాడ కృతజ్ఞత తెలియజేస్తూ కూచిపూడి నాట్యం విశిష్టతను వివరించారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు సమాజ పరిణామాల ననుసరించి సాహిత్యరంగంలో వచ్చిన రీతులను వివరించారు.

శ్రీ యర్రోజు మాధవాచార్యగారు ఉపన్యసిస్తూ లలితకళల అనంతభావనల నేకే మానవుడు నిజమైన ఆనందం పొందగలడన్నారు.

తర్వాత నాట్యాచార్య శ్రీ బి. వి నరసింహారావుగారు ఉపన్యసిస్తూ, కళల కల్ల తాత్కాలిక ఆనందం కలిగితే లాభంలేదనీ, నిద్రాణమైఉన్న జాతిని జాగృతపరచి మూడడుగులు ముందుకు వేయి చాలనీ చెప్పారు.

తర్వాత రంగిణి బాలిక చిరంజీవి సత్యవాణి అత్యద్భుతంగా నాట్యం చేసింది. షేక్స్‌పియర్ హామ్లెట్ నాటికనుండి ఒక రంగం శ్రీ యస్ శ్రీనివాసరావు ప్రదర్శించి ప్రేక్షకుల నున్నలను పొందారు.

కుమారి విజయలక్ష్మి, కుమారి జయలక్ష్మి, కుమారి లక్ష్మి నరసమాంబ బృందంచే వందేమాతరం అభినయం, వీణాగానకచేరి చక్కగా ప్రదర్శించబడింది. అనిశెట్టి రచించిన "శాంతి" నాటికను శ్రీ వెంకటేశ్వరరావుగారు చక్కగా నిర్వహించారు. మొత్తం ప్రదర్శనల్లో నలభైయింటి టీ టులు పాల్గొన్నారు.

తర్వాతి ఆహూతులకు, విరాళాలిచ్చిన దాతలకు, ప్రజలకు సాహితీ కళాసమితి తరఫున శ్రీ ఎ యస్ ఆర్ కృష్ణగారు ధన్యవాదాలు అర్పించారు.

తణుకు తా॥లో రైతు సంఘనిధి

తణుకు, ఫిబ్రవరి 8

రాష్ట్ర రైతు సంఘానికి నిధి వసూలుచేయడానికి పార్లమెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామం, రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావు, తణుకు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ శర్మగార్లు జనవరి 30, 31 తేదీలలో తణుకుతాలూకాలోని తేతలి, వడ్లూరు, సత్యవాడ, ఇల్లిందపర్రు గ్రామాలలో పర్యటించారు. రైతు నాయకులు పై గ్రామాలలోని రైతు పెద్దలను, రైతాంగాన్ని కలుసుకొని రైతు సంఘ కార్యకలాపాలను, నేడు రైతాంగాన్నెదుర్కొంటున్న సమస్యలను వివరించారు. జనవరి 30 వ తేదీన ఈ సందర్భంలోనే వడ్లూరు గ్రామంలో రైతుసంఘ ఆధ్వర్యాన బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

రైతుసంఘ నిధికి ఈక్రింది విధంగా విరాళాలు యిచ్చి తోడ్పడ్డారు.

తేతలి రు 110 లు, వడ్లూరు రు 88 లు, సత్యవాడ రు 65 లు, కే ఇల్లిందపర్రు రు 100 లు, మొత్తం రు 358 లు.

ఈ గ్రామాలలో రైతాంగము తమకు అమోనియా ఏమాత్రము సప్లయి కావడంలేదనీ, బ్లాకుమార్కెట్‌లో బస్తా 80-95 పెట్టి కొనవలసివస్తున్నదనీ, చెల్లం ధర పుట్టి 1॥ 150 రూపాయల నుంచి 70 రూపాయలకు పడిపోయి కారణంగా ఏమాత్రం గిట్టుబాటు గావడంలేదనీ తెలిపారు. రైతు సంఘం చురుకుగాకదిలి పనిచేయాలనికోరారు.

హుజూర్‌నగర్ తాలూకాలో పంటల దుస్థితి

శిస్తు రెమిషన్‌కు రైతుసంఘ కార్యదర్శి విజ్ఞప్తి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 6

నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకాలో ఈసంవత్సరం మెట్ట పంటలన్నీ పూర్తిగా, పండకుండా పోయినవి. తాలూకాలో అతి ముఖ్య వ్యాపార పంటైన వేరుశనగ పూలేవలా పంట కూడా పండలేదు. కొన్నీ ప్రాంతాలలో విత్తనాలు కూడా దండుగై పోయినవి. ఈ తాలూకాలో రైతాంగానికి వేరుశనగ పంటే గట్టు బాటైన పంట. అట్టి పంట గత మూడు సంవత్సరాలుగా దివాళా తీసిపోయింది. పెసరపంట కూడా పురుగు తిని పంట పండకుండా పోయింది.

ఇక జొన్నపంటసంగతి చూస్తే చాలా అన్యాయంగా వున్నది. తిండి గింజల సమస్యయేగాక పశువుల మేత కూడాఒకసమస్య అయింది. ఫలితంగా ప్రజలకు తిండిగింజలతోబాటు పశువుల మేత కూడా ఆందోళన కలిగించేదిగా వున్నది. పరిపంట విషయంలో చెరువుల ఆధారం వున్నంతవరకే కొద్దిమందికి మాత్రమే కొద్దో గొప్పో పండింది. తాలూకాలోఅత్యధిక భాగం మెట్టప్రాంతం.

మిరపతోటలు చాలా పరిమితంగానే వేస్తారు. కాని తోటలు వేసినది మొదలు అవిపరితంగా బీదలకు గురి అయి పోయినవి. తోటలకు పెట్టిన పెట్టుబడులు దండగైనవి. రైతులు తోటలను రోగాలనుండి కాపాడుకోలేని నిస్సహాయస్థితిలో వున్నారు.

శిస్తు రెమిషన్ ప్రకటించడానికి ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలకు భిన్నంగా ఇక్కడి పంటలు పండలేదు. పాతాళంతు పంటలుకూడా పండకపోగా పెట్టిన విత్తనాలు, కూలి కూడా దండగైనవి.

అందువల్ల పునాస శిస్తులవాయిగాగాక, మొత్తం మెట్టశిస్తులకు వెంటనే రెమిషన్ ప్రకటించాలనీ, అప్పుడే రైతులకు కొంతైనా మేలుకలుగుతుందనీ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ డి జానకిరామారావు గారు ఒక ప్రకటన చేశారు.

బేరన్ కూలిరేట్ల పెంపుదల

తాడికొండ, ఫిబ్రవరి 5

గుంటూరు తాలూకా, తాడికొండ గ్రామంలో సుమారు 450 బేరన్‌లు వున్నాయి. సుమారు 1800 మంది కూలీలు పనిచేస్తూ వుంటారు. జిల్లా మొత్తంమీద కూలీరేట్లు యిక్కడ చాలా తక్కువ. బేరన్‌కు రు 25 మొదలు రు 28 వరకు యిస్తున్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యవసాయ కార్మికసంఘం పిలుపునందుకొని బేరన్ కూలీరేట్ల సమస్యపై కార్యకర్తలు ముందుగానే కృషి ప్రారంభించారు. పచ్చాకు ముఠా మేస్త్రీలతో సమావేశాలు జరిపారు. ఎన్నబై ముఠాలకు సంబంధించిన మేస్త్రీలు సమావేశానికి హాజరయ్యారు.

రైతులతో మాట్లాడుటకు కోళయ్య, లూథరు, రామయ్యల నాయకత్వాన పదిమందితో కమిటీని ఎన్నుకొన్నారు. అడిగిన రైతులందరూ 30 రూ॥ లు యిచ్చుటకు అంగీకరించారు. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ సహాయ కార్యదర్శి శ్రీ కొప్పుల ఫిలిప్పు, బ్లాకు సంఘ కార్యకర్త శ్రీ సెనులింటి యేసుపాదంగార్లు సెలకోజులు పట్టు దలగా కృషి చేశారు.

'77 గంటల సైకిల్ స్వారీ

విజయనగరం, ఫిబ్రవరి 8

జనవరి 29 మధ్యాహ్నం 2 గంటల నుండి ఫిబ్రవరి 8 మధ్యాహ్నం మూడు గంటలవరకు అనగా 77 గంటలసేపు విజయనగర వాస్తవ్యులైన శ్రీ కొలగాన నారాయణరావుగారు సైకిల్ స్వారీ బొబ్బిలిరిక్షాపీఠ దగ్గర బహిరంగ స్థలంలో జరిపి ప్రజల మన్ననలను పొందారు. బొబ్బిలి ప్రజలు వారిని తగు విధముగా సత్కరించారు.

రైతు సంఘ సభ్యత్వ కోటాలు సకాలంలో పూర్తిచేయండి

కార్యకర్తలకు రాష్ట్రసంఘప్రధానకార్యదర్శివిజ్ఞప్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 5

కోటా తీసుకొన్న రైతుసంఘ సభ్యత్వాలను సకాలంలో పూర్తి చేయాలని కార్యకర్తలను కోరుతూ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై వి కృష్ణారావుగారు ఒక ప్రకటన చేశారు.

అందులో యిలా వుంది:

"ఈ ఏడాది అఖిలభారత రైతు మహాసభ కేరళ రాష్ట్రంలోని త్రిచూరులో జరగబోతోంది. ప్రతినిధుల మహాసభ మార్చి 30, 31 ఏప్రియల్ 1, 2 తేదీలలో జరుగుతుంది. అఖిల భారత రైతు సంఘం స్థాపించబడి ఇప్పటికి 25 ఏండ్లు అయింది. రైతు సంఘం ఆధ్వర్యాన ఈ కాలంలో దేశంలో అనేకభాగాలలో వీరోచిత పోరాటాలు జరిగాయి. ప్రభుత్వ క్రూర నిర్బంధ విధానాన్ని తట్టుకొని రైతుసంఘం అజేయంగా నిలబడింది. అనేక ఘన విజయాలను సాధించిందిపుడీ. అది జయప్రదం చేయడంకోసం పెద్దఎత్తున ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఈ మహాసభకు ఆంధ్రదేశంనుండి అత్యధిక సంఖ్యలో ప్రతినిధులు, ప్రేక్షకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రజతోత్సవ మహాసభకు జయప్రదం చేయడానికిగాను మనరాష్ట్రంలోని ప్రతిజిల్లా రైతుసంఘమూ సభ్యత్వాన్ని విరివిగా చేర్చించాలని కోరుతున్నాను. గత నెల 24 న జరిగిన కార్యవర్గ సమావేశములో క్రింది విధంగా కోటాలు తీసుకొన్నారు.

ఉ॥ నెల్లూరు 12000, దక్షిణ నెల్లూరు 5,000, అనంతపురం 10,000, కర్నూలు 6,000, చిత్తూరు 8,000, గుంటూరు 7,000, కృష్ణా 7,000, పశ్చిమ గోదావరి 8,000, తూర్పు గోదావరి 3,000, ఖమ్మం మెట్ట 18,000, నల్లగొండ 10,000, నిజామాబాద్ 5000 మహబూబ్‌నగర్ 5,000, హైదరాబాదు 3,000

ఈ కోటాలను ఫిబ్రవరి 15 లోగా పూర్తిచేసి నూరు శాతం సభ్యులకు 6 రూపాయలచందాను రసీదు రాష్ట్ర కేంద్రానికి ఫిబ్రవరి 21 లోగా పంపాలనికోరుతున్నాను. ఇంతవరకు సభ్యత్వ కోటాలు తీసుకోని జిల్లాలుకూడా తమ తమ జిల్లాలలో సభ్యత్వాన్ని చేర్చించడానికిపూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

బ్లాకు, లేక తాలూకా సంఘాలు సభ్యత్వ రసీదులను నేరుగా రాష్ట్ర కేంద్రానికి పంపవచ్చును. రైతు కార్యకర్తలంతా సభ్యత్వాన్ని చేర్పించడానికి చురుకుగా పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏడాదిగా డాక్టర్ లేని కందుకూరి ఆస్పత్రి

కందుకూరు ఫిబ్రవరి 4

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకాలోని 50 వేల జనాభా కందుకూరులో ప్రభుత్వ ఆసుపత్రి వున్నది. ఈ ఆసుపత్రిలో శిక్షణాలు మాత్రమే వున్నవి. దాదాపు ఒక సంవత్సరమునుండి డాక్టరుకూడా లేరు. లేడీ డాక్టరు మాత్రంవున్నది.

ఆసుపత్రికి సప్లయి అగుమందులు ఎక్కువభాగం దుర్వినియోగం అగుచున్నదనీ, పై అధికారులలో పలుకుబడి గలవారికే వైద్యసౌకర్యము లభించుచున్నదనీ, ఆసుపత్రికి వచ్చిన రోగులను చూచి చిరచిరలాడు లేడీడాక్టరును వెంటనే బదిలీచేసి వేరేడాక్టరును నియమించాలని యిచ్చట ప్రజలు ఆందోళన చెందుచున్నారు. (బి బి)

కవిరాజ సాహిత్యవిహార వార్షికోత్సవాలు

గుడివాడ, ఫిబ్రవరి 5

కవిరాజ శ్రీ రామస్వామి చౌదరి స్మారకోత్సవాలు ఇటీవల మునిసిపల్ మిడిల్ స్కూలు ఆవరణలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను అతి వైభవముగా జరిగినవి. కుమారి అన్నపూర్ణ, చిరంజీవి పాణి 'వందేమాతరం' పాడి కవి స్మృతి విహార అధ్యక్షులు శ్రీ త్రిపురనేని శివప్రసాదరావుగారు కవిరాజు చిత్రపటాన్ని ఆవిష్కరించుచూ అయిన కులు, మత విరక్తిలేకుండా ఉదారముగా అందరకు సహాయ మొనర్చిన వారని ప్రశంసించారు. శ్రీ పుంబ్ర మన్నాళ్ళాశ్రీ, శ్రీ కొడాలి వేణుగోపాలరావుగార్లు కవిరాజు రచించిన పద్యములను శ్రావ్యముగా పాడారు.

అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావుగారు తమ అందించబడుతలలో ఇంగ్లాండు, మున్నగు పాశ్చాత్యదేశాలలోనే కాక తెలుగు నాట కూడా హేతువాదము నిరూపించు గ్రంథములు ప్రచారం చేయబడాలనీ, అట్టి పనికి కవిరాజ సాహిత్య విహారము తారు తూనుకొనవచ్చునని అన్నారు.

విహార కార్యదర్శి శ్రీ యర్రోజు మాధవాచార్యులు గారు నివేదికను సమర్పించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు సభలో ప్రసంగించారు.

శ్రీమతి యెన్నెని శేషమాంబగారు తాను రచించిన కవిరాజ స్తుతులను చదివారు. శ్రీ గొట్టిపాటి కుబ్బయ్యగారు కవిరాజు కవిత్వమునుగూర్చి సంగ్రహముగా మాట్లాడారు.

కార్యదర్శి శ్రీ నూరపునేని శోభనరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. అనంతరం డా॥ త్రిపురనేని వెంకటేశ్వరరావుగారి భవనంలో విందు జరిగింది.

రామదాసు మోటారు కార్మిక వివాదంపై సంప్రతింపులు

కాకినాడ, ఫిబ్రవరి 5

కాకినాడ శ్రీరామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదములో నిన్న రాజమండ్రి లేబరు కన్సీలియేషను ఆఫీసరు ఎదుట సంప్రతింపులు జరిగినవి. యజమానులు కొన్ని కోర్కెలను అంగీకరించారు. మిగిలినవి ఆలోచించుటకు వ్యవధిని కోరారు. యజమానుల తరఫున శ్రీ నక్కా సూర్యనారాయణగారు (జనరల్ మేనేజరు) వారి కార్యదర్శి శ్రీ సత్తిరాజుగారు పాల్గొన్నారు. మోటారు వర్కర్సు యూనియన్ తరఫున వాక్టరు యం కె విశ్వనాథం, శ్రీ జి యస్ బాలాజీదాసు, శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, శ్రీ కాకర్ల రామారావుగార్లు పాల్గొన్నారు. వర్కర్సు యూనియన్ వారు యజమానులనుండి కొన్ని పత్రములను కోరారు. దానిపై 10 వ తారీఖునకు సంప్రతింపులు పెట్టుదామా జేసు బడినవి.

తణుకు

పోడూరు సేవాదళ్ బాలసంఘం ఏడవ వార్షికోత్సవం, సేవాదళ్ సుభాష్‌చంద్రబోసు జన్మదినోత్సవం, స్థానిక స్టూడెంట్ క్లబ్ దళముల సమ్మేళనం జనవరి 23వ తణుకు జి॥ పి హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ఆవరణలో జరిగింది.

నెల్లూరుజిల్లా అత్మకూరులో ఇటీవల 100 మంది కమ్యూనిస్టుపార్టీ నిధికి వరికోత కోశారు

కమ్యూనిస్టుపార్టీకి కష్టజీవులశ్రమదానం

కోవూరు, ఫిబ్రవరి 7

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దంపూరు గ్రామములో 50 మంది కమ్యూనిస్టులు - సానుభూతిపరులు వరికోత కోసి వచ్చిన రు 20-0-0 లు పార్టీకి విరాళంగా యిచ్చారు.

నెల్లూరు తాలూకా వెంకటాచలం బ్లాకు పొత్తపూరులో సుమారు 78 మంది వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు, చేనేత కార్మికులు ఆరణ పతాకాలతో ఊరేగింపు జరిపి 9 యకరములు వరికోతలోసి వచ్చినరూ 80/-లు కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు.

హనుమంతపేట బ్లాక్, బొడ్డు చింతపల్లి గ్రామ పార్టీ సభ్యులు, సానుభూతిపరులు 40 మంది, ఒకరోజు జొన్న కోత కోసి వచ్చిన కూలి రు 30 లు బ్లాకు కమ్యూనిస్టు పార్టీకి యిచ్చారు. ఈ కోతలలో పాల్గొన్నవారు ఎక్కువ మంది వ్యవసాయ కూలీలు.

సత్తెనపల్లి తాలూకాలో కరువు

శిస్తురెమిషన్‌కు ఆందోళన

అచ్చంపేట, ఫిబ్రవరి 6

సత్తెనపల్లి తాలూకాలో ముఖ్యంగా అచ్చంపేట, బెల్లంకొండ ఫిర్కాలలో యీ సంవత్సరం పంటలు పూర్తిగా దెబ్బతినిపోయి కూలీలకు పనులుకూడా లేక కరువు పరిస్థితి ఏర్పడిందనీ, శిస్తు రెమిషన్ యిప్పించమనీ, ప్రస్తుతం పనులు జరుపుతున్న శిస్తు ఆపించమనీ ఈ నిగువ సంస్థల అధ్యక్షులు రెవెన్యూ మంత్రికి, రెవెన్యూబోర్డు సభ్యునికి టెలిగ్రాములు యిచ్చారు.

అచ్చంపేట గ్రామ పంచాయతీ, అచ్చంపేట కో- ఆపరేటివ్ సొసైటీ, అచ్చంపేట మీరుస్సు కో- ఆపరేటివ్ సొసైటీ, తాళ్ళచెరువు గ్రామ పంచాయతీ.

సంగీతంలో లోయర్, హయ్యర్ పరీక్షలరద్దు

రాజమండ్రి సంగీత విద్వాంసుల నిరసన

రాజమండ్రి, ఫిబ్రవరి 4

ప్రభుత్వం సంగీతంలోగల లోయర్, హయ్యర్ పరీక్షలను రద్దుచేసి రు సంగీత కోర్సుల ప్రకటనుగా వాటి పరీక్షా కేంద్రాలను హైద్రాబాద్, తిరుపతి, విజయవాడ విజయనగరములలో మాత్రమే ఏర్పాటు చేయడంవల్ల సంగీతం అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉండవని నిరసన తెలియజేస్తూ రాజమండ్రి పట్టణ సంగీత విద్వాంసులు శ్రీ అల్లు పోతయ్యగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

ఈ సభలో శ్రీ యుతులు భమిడిపాటి సుబ్రహ్మణ్యం, తెంపల్లి వెంకట్రాయుడు, తిరువతి వెంకటేశ్వరరావు, భమిడిపల్లి భీమయ్య, శ్రీమతి వెదురువాడ సీతారత్నంగార్లు ప్రసంగించారు.

సంగీత లలితకళల అకాడమీవారు ఈ మార్పును గమనించి గతంలోని సిలబస్ ఎప్పటిలా ఉండేలా కృషి చేయాలనీ, తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలకు సంగీత - లలితకళలకు కేంద్రంగావున్న రాజమండ్రిలో ఒక పరీక్షా కేంద్రాన్ని నెలకొల్పాలనీ వారు తమ తీర్మానంలో కోరారు. ప్రభుత్వం సంగీత పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించిన పట్టణాలు అచ్చటి పట్టణవారికి మాత్రమే ఉపయోగమనీ, రెండు లోయర్సుగల కొత్త సిలబస్ సంగీతాభివృద్ధికి దోహదంకాదనీ, పిల్లలకు చాలఇబ్బందులుకలుగుతాయనీ, కాబట్టి లోయర్, హయ్యర్ పరీక్షలను వుంచాలని కోరారు. నూతన పద్ధతులవల్ల అనేకమంది సంగీతోపాధ్యాయులు నిరుద్యోగులయ్యే ప్రమాదం వున్నదనీ, శాసన సభ్యులు, సంగీత అకాడమీసభ్యులు, ప్రభుత్వం వారు గతంలో వున్న పద్ధతే అమలుజరిగేలా కృషిచేయాలని తీర్మానంలో వారు వివరించారు. (బి బి)

నెల్లూరు బాలశ్రోతల సంఘ ఆటల పోటీలు

నెల్లూరు, జనవరి 31

నెల్లూర

ఆసియాలోకల్లా కొత్తరికార్డు స్థాపన

నూరు మీటర్ల పరుగులో ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ క్రీడాకారుడు ఖాసిం ప్రతిభ

హైద్రాబాద్, ఫిబ్రవరి 7

నేడిక్కడ ముగిసిన అఖిల భారత పోలీసు క్రీడల పోటీల్లో నూరుమీటర్ల పరుగు పందెంలో దేశం మొత్తంమీద, ఆసియాఖండంలోనూ ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకు చెందిన మహమ్మద్ ఖాసిమ్ కొత్త రికార్డును స్థాపించారు నూరు మీటర్లు పదిన్నర సెకండ్లలో ఖాసిమ్ పరుగెత్తారు

గతసారి 1956లో జరిగిన టోర్నమెంట్సులో మద్రాసుకు చెందిన కోచెఫ్ 10.7 సెకండ్లలో నూరు మీటర్లు పరుగెత్తారు

యల్ పింటో, మిల్కాసింగ్‌లు మరో పోటీలో నూరుమీటర్ల పరుగుకు 10.6 సెకండ్లు తీసుకొన్నారు 1954లో పాకిస్తాన్‌కు చెందిన ఏ ఖాలీఖ్ 10.6 సెకండ్లలో పరుగెత్తి ఆసియా రికార్డును స్థాపించారు ప్రస్తుతం మహమ్మద్ ఖాసిమ్ 10.5 సెకండ్లలోనే పరుగెత్తి ఆసియాలో కల్లా కొత్తరికార్డును స్థాపించారు

పంజాబుకు టీమ్ ఛాంపియన్‌షిప్

పంజాబు పోలీసు జట్టు క్రీడా పోటీల్లో టీము ఛాంపియన్ షిప్పును సంపాదించుకొన్నది ఇలా సంపాదించడం పంజాబు కిది తొమ్మిదవసారి పంజాబు మొత్తం 272 పాయింట్లు సంపాదించుకొన్నది 105 పాయింట్లు సంపాదించుకొని మద్రాసుజట్టు రెండవ స్థానాన్ని పొందగలిగింది 79 పాయింట్లు సంపాదించుకొని ఆంధ్ర ప్రదేశ్ మూడవస్థానాన్ని పొందింది

ఉత్తమ పోలీసు క్రీడా కారుడుగా కేంద్ర రిజర్వు పోలీసు జట్టుకు చెందిన గురుబాబాక్ సింగ్ వచ్చారు ఆయన వ్యక్తిగతంగా 88 పాయింట్లు సంపాదించాడు వ్యక్తిగతఛాంపియన్ షిప్పును సంపాదించుకొన్నందుకు కేంద్ర హోంమంత్రి పతకాన్ని సింగ్ పొందగలిగారు బ్రాడ్‌జంప్‌లోనూ, జావలిక్ త్రోలోనూ సింగ్ రెండుకొత్తరికార్డులు కూడా ఈ పోటీల్లో స్థాపించారు

దక్షిణ భారత బ్యాడ్మింటన్ పోటీ

రాంకన్‌పై సేత్ గెలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 7

రైల్వేకుచెందిన రాంకన్‌ను ఓడించి దక్షిణ భారత బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ సింగిల్స్ ట్రాఫీని టి యన్ సేత్ నేడు గెలుచుకున్నారు

ఫైనల్స్ ఆటపోటీ నేడిక్కడ జరిగింది రెండు ఆటల్లోనూ సేత్ గెలుపొందారు

అఖిల భారత వాలీబాల్ ట్రాఫీ

ఆంధ్రప్రదేశ్ జట్టు ఎంపిక

హైదరాబాదు, ఫిబ్రవరి 6

త్రిముఖ్లాకి చెందిన ఏ ఓ సీ సెంటర్ జట్టును ఓడించి అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనా వాలీబాల్ ట్రాఫీని ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు నేడు మళ్లీ గెలుచుకొన్నది ఇప్పటికి వరుసగా మూడు సంవత్సరాల నుండి ఈ ట్రాఫీని ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు గెలుచుకొంటున్నది

పోలీసు జట్టుల్లో కాలెడ్, గోపాల్ గారలు చాలా బాగాఆడారు

సంపాగ్ని ట్రాఫీ

అస్సాం, కేరళ జట్ల మధ్య ఆట డ్రా

కాలికట్, ఫిబ్రవరి 7

జాతీయ ఫుట్ బాల్ సంతోష్ ట్రాఫీ పోటీలో సెమీఫైనల్స్‌లో ఓడిపోయిన అస్సాం, కేరళ జట్ల మధ్య సంపాగ్ని ట్రాఫీకై జరిగిన ఫుట్ బాల్ పోటీ నేడు డ్రాగా అంతమైంది ఒక జట్టుపై మరొకటి ఒక్కొక్క గోలు మాత్రమే చేసుకోగలిగాయి ట్రాఫీని చెరి అర్ధ సంవత్సరం పాటు తమవద్ద వుంచుకొంటాయి

అమెరికాలో టాగోర్ నాటకం

శ్రీమతి సూర్యకుమారిచే పాత్రధారణ

న్యూయార్క్, ఫిబ్రవరి 6

రవీంద్రనాథ్‌టాగూర్ నాటకం "కింగ్ ఆఫ్ డార్క్ చేంబర్" త్వరలో ఇక్కడ ప్రదర్శింపబడ బోతున్నది రవీంద్రుని నాటకాల్లో ఇది మొట్టమొదటిదయినా, నాటక కళా ప్రియులందరూ అత్యంత ఆసక్తితో ఎదురు చూస్తున్నారు

సూర్యకుమారి, హాస్కార్, కుల్‌దీప్ సింగ్, జాక్ పీటర్సు పాల్గొంటున్న ఈ నాటకాన్ని ఇండియన్ నేషనల్ థియేటర్‌కు చెందిన కృష్ణ హాడెరెక్టు చేస్తున్నారు న్యూయార్క్‌లో ఆరు పర్యాయాలు "ప్రీవ్యూ" ఇవ్వబడిన తర్వాత జాన్‌హాన్ థియేటరులో ఫిబ్రవరి 9 వ తేదీన ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు వివిధ సంస్థలవారు అప్పుడే టిక్కెట్లు కొన్నారు

త్రివేండ్రంలో ఇద్దరు కార్మికుల నిరాహారదీక్ష

తిరువనంతపురం, ఫిబ్రవరి 7

ఇక్కడ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు ఇంజనీరింగువర్క్‌షాపుకు చెందిన యిద్దరు కార్మికులు ప్రభుత్వ సెక్రటేరియట్ భవనముందు నిరాహార దీక్ష సాగించారు

పనినుండి తొలగించిన కార్మికులను మళ్ళీ పనిలోకి చేర్చుకోవాలనీ, మరి కొంతమంది కార్మికులపై చేసిన సస్పెండు ఉత్తరువులను రద్దు చేయాలనీ ఇక్కడ కార్మికులు కొలది కాలం నుండి ఆందోళన చేస్తున్నారు

"ప్రభ" కథానికలకు బహుమతి ప్రదానం

మంత్రి అల్లూరిచే

విజయవాడ, ఫిబ్రవరి 7

నేటి సాయంకాలం 5 గంటలకు 'ఆంధ్రప్రభ' కార్యాలయంలో పబ్లిక్ వర్క్స్‌శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి అధ్యక్షతన 'ఆంధ్రప్రభ' కథానికలపోటీ బహుమతి ప్రదానసభ జరిగింది

ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు సదస్సులకు స్వాగతం చెప్పి, బహుమతి గృహీతలను పరిచయం చేశారు

సంక్రాంతి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథానికల పోటీలో 'దానిమ్మపండు' అనే కథకు శ్రీ దుత్తా దుర్గాప్రసాదుగారికి ప్రథమ బహుమతి, చారి అనే కథకు శ్రీ పి యస్ రాజాగారికి ద్వితీయ బహుమతి, 'ధర్మయోధుడు ప్రసాదయితా' అనే కథకు శ్రీ దేవరకొండ చిన్ని కృష్ణశర్మగారికి తృతీయ బహుమతి శ్రీ సత్యనారాయణరాజుగారు అందించారు

ఈ పోటీకి 1200 మంది కథలు పంపారు

సభకు నగరంలోని ప్రముఖులు పలువురు హాజరయ్యారు.

కేరళ భూసంస్కరణలచట్టం అమలుజరగకుండా కుతంత్రాలు: భూస్వాముల యత్నాలు

త్రిచూర్, ఫిబ్రవరి 6

కోర్టులో దావాలకు దిగడంద్వారా కేరళ భూసంస్కరణల బిల్లును అమలుచేయనీయకుండా అడ్డుకొట్టడానికి అక్కడిభూస్వాములు తలపెట్టినట్టు తెలుస్తోంది

కేరళ భూస్వాముల సంఘం "కేరళ జన్మిసంఘం" ఇందుకు అప్పుడే సన్నాహాలు ప్రారంభించింది కేరళ భూసంస్కరణల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు గనుక పెద్ద పెద్ద భూస్వాములు, వారి సలహాదారులు, ఈ చట్టంలో లొసుగులు ఏమి దొరుకుతాయా అని అన్వేషణ ప్రారంభించారు

ఈబిల్లు ప్రకారం, చాలాకాలంగా తాము సాగుచేస్తున్న భూమిని తమకు భాయం చేయవలసిందిగా ప్రతి జిల్లాలోని కౌలుదారులు దరఖాస్తులు పెట్టవలసి ఉంటుంది ఇందుకు ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒక ట్రిబ్యునల్ ఏర్పరచబడుతుందని రెవెన్యూ మంత్రి ప్రకటించారు

జన్మిసంఘం చెబుతున్న దానినిబట్టి ప్రతి జిల్లాలోను సగటున ఆరులక్షల కౌలుదార్లు ఉంటారు ఒక్కొక్క ట్రిబ్యునల్‌కు కేటాయించిన ప్రాంతం చాలా విశాలమైంది గనుక నిర్ణీత తేదీలలోపల కౌలుదార్లు తమ దరఖాస్తులను దాఖలు చేయడం సాధ్యపడదని భూస్వాములు అంచనా వేస్తున్నారు పైపెచ్చు ఈ దరఖాస్తుల పరిశీలనకూడా చాలా తతంగంతో కూడుకొని ఉన్నదని అంటున్నారు

లోగడ తియవాన్‌కూర్-కొచ్చిన్‌లో జాన్ మంత్రివర్గం ఉన్నప్పుడు ఇటువంటి దరఖాస్తులకు పట్టివగతి చూసినప్పుడు కౌలుదార్లు మరింత భయం చెందవలసి వస్తున్నది

అందుచేత రైతాంగ సంస్థ అయిన కర్షక సంఘం ప్రతిరెండు గ్రామాలకు ఒక ట్రిబ్యునల్ ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఈ కోర్కెను ఆమోదించి ఆచరణలో పెడితే యావత్తు చట్టాన్ని అమలులో పెట్టే పని రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది లేనిపక్షంలో ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన కార్యక్రమం ప్రకారం ఈ చట్టంఅమలు చేయడానికి కనీసం 25 సంవత్సరాలైనా పడుతుంది

దరఖాస్తులను దాఖలు చేయడంలో అనవసర తతంగాన్ని అనుసరించవద్దని కూడా కర్షకసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది ముఖ్యంగా కౌలు రశీదులను దరఖాస్తులకు జోడించి పెట్టాలన్న నిబంధన చాలా చిక్కులు కల్గించుతుందనీ, ఎందుకంటే అత్యధిక సంఖ్యాకులైన కౌలువార్లవద్ద కౌలు రశీదులు ఉండవని కర్షక సంఘం వారు తెలియచేశారు (ఐ పి ఎ)

తమిళ అరసుకజగం వలంటీర్ల అరెస్టు

మద్రాసు, ఫిబ్రవరి

తమిళ అరసుకజగం నేడు తిరిగి సత్యాగ్రహం ప్రారంభించింది మద్రాసు రాష్ట్రానికి "తమిళనాడు" అని నామకరణం చేయాలని వీరు సత్యాగ్రహం చేస్తున్న విషయం పాఠకులకు విదితమే

కజగం నాయకుడు శివజ్ఞానగ్రామణి తల్లి చనిపోయినందున నిన్న సత్యాగ్రహం జరగలేదు నేడు 51 మంది వాలంటీర్లు అరెస్టయ్యారు

తృతీయ ప్రణాళికలో ఎగుమతులకు ప్రాధాన్యం

ఉత్తర భారత వాణిజ్య మండలి సభలో శ్రీ మనూభాయిషా ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

తృతీయ ప్రణాళికను ముఖ్యంగా "ఎగుమతి" ప్రణాళికగా చేయవలసిందని నేడు పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా ఇక్కడ ఉత్తర భారతదేశ వాణిజ్య మండలి 47 వ వార్షిక సభలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు

ప్రతి పరిశ్రమ యజమాని, ఎగుమతులనూ అభివృద్ధి చేయడంతన జాతీయ బాధ్యతగా పెట్టు కోవాలని ఆయన అన్నారు ఎగుమతులు ఎక్కువ కావడానికి ప్రభుత్వ ప్రోత్సాహం తక్కువ అవడంవలన కాదనీ, పారిశ్రామిక యజమానులలో తగునిచ్ఛయంలేక పోవడమే ననీ ఆయన అన్నారు పంజాబ్‌లోను, ఉత్తర దేశంలోను గల ఉత్పత్తిదార్లు నాణ్యంపెంచే విషయంలోను, తక్కువ ధరలకు గిట్టేటట్టు ఉత్పత్తి చేయడంలోను, ఉత్పత్తి అభివృద్ధిచేసే విషయంలోను ఎక్కువ శ్రద్ధవహించాలని అన్నారు

"పరిశ్రమలద్వారా భారతదేశ జాతీయాదాయం గతసంవత్సరం 16శాతం పెరిగింది అంతకిందటి సంవత్సరం కంటె ఇది హెచ్చుశాతం అభివృద్ధి పంజాబు, ఉత్తర భారతదేశాలు ఈ ఉద్యమంలో అగ్రస్థానంలో ఉన్నాయి అయితే ఇక్కడ సరుకు నాణ్యం విషయం సంతృప్తికరంగా లేదు" అని శ్రీ మనూభాయిషా అన్నారు.

తృతీయ ప్రణాళికలో సమ్మెలను లాకౌట్లను నిషేధించాలనీ ట్రేడ్ యూనియన్లలో రాజకీయ శక్తుల ప్రభావం లేకుండా చేయాలనీ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ విశ్వంభర్ దాస్‌కపూర్ చేసిన ప్రతిపాదనను ప్రస్తావిస్తూ శ్రీ మనూభాయిషా ఇలా అన్నారు

"పారిశ్రామిక యజమానులు కార్మికులు కాన్షియస్‌నెస్‌తో పనిచేయాలి గత అయిదుసంవత్సరాలలోను పారిశ్రామిక యజమానులు, కార్మికులు మొత్తంమీద చక్కగానే ప్రవర్తించారు ఈ విషయంలో ఆందోళన పడవలసిన అవసరం ఏమీలేదు"

కెన్నెడీ ధోరణిపై 'ప్రవదా' విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 6

అమెరికా సైనికబలాన్ని పెంచుకోవాలన్న నిర్ణయం అధ్యక్షుడు కెన్నెడీ చేసుకొనడంతో ఆయన యిటీవలకు సంభాషణలపై చేసిన ప్రసంగాలన్నీ నిష్ప్రయోజనంగా తయారయ్యాయని కెన్నెడీ కాంగ్రెస్ ఉభయ సభల్లో చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ సోవియట్ వార్తా పత్రిక 'ప్రవదా' నిన్న వ్యాఖ్యానించింది

"శాంతియుత సహజీవన మొక్కటే సక్రమమైన మార్గం" అనే శీర్షికకింద పత్రిక వ్యాసకర్త యిలా వ్యాఖ్యానించారు

"పాతకాలపు పద్ధతులన్నింటినీ పునరుద్ధరించడం ఇంగితజ్ఞానముండి వ్యవహరించడంకాదు ఇలాంటి చర్యలవల్ల శాంతికాముకులందరూ ఇంకా జాగరూకతతో వుండవలసి వస్తుంది

ప్రపంచప్రజల్లో ఏర్పడ్డ సందేహాలను అమెరికా ప్రభుత్వమే నివృత్తి చేయగలదు అదైనా ఒట్టిమాటలు చెప్పడం ద్వారాకాక ప్రపంచ శాంతికొరకు చేతలద్వారా నిరూపించాలి సోవియట్ యూనియన్‌తో సంబంధాలు మెరుగుపరచుకొనేందుకు అమెరికా నూతన ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకొన్నా దాన్ని సోవియట్ యూనియన్ సంపూర్ణంగా బలపరుస్తుందనడంలో సందేహంలేదు

అణ్వస్త్ర నిషేధంపై సంప్రతింపులు జరపాలని కెన్నెడీ తన ప్రసంగాల్లో అంటున్నారు కాని ఆయుధాలపై కంట్రోలు విధించాలని కెన్నెడీ చేసే ప్రకటనలకు, శాంతిని గురించి చేసే ఉపన్యాసాలకు పొత్తు ఎలా కుదురుతుంది? నిరాయుధీకరణను వదలివేసి ఆయుధాలపై కంట్రోలు అంటే అది కేవలం యుద్ధపరికరాలను కత్తిపు చ్చేముసుగు మాత్రమేనని ప్రతిఒక్కటికీ తెలుసు" ఆయుధాల పోటీని పెంచేటటువంటి, నిరాయుధీకరణను దాటవేసే కెన్నెడీ ప్రసంగాన్ని సోవియట్ వార్తా పత్రిక 'ఇజ్వెస్తియా' కూడా విమర్శించింది

పాతపద్ధతిని కోరేవారు తమధోరణిని మార్చుకోరని కెన్నెడీ ప్రసంగంతేల్యపేస్తున్నదని కూడ 'ఇజ్వెస్తియా' వ్యాఖ్యానించింది

గణతంత్ర పరిషత్తు ఎన్నికల విధానం

రాయపూర్, ఫిబ్రవరి 7

వచ్చే ఎన్నికలలో గణతంత్ర పరిషత్తు ఒరిస్సాలోని ఏ రాజకీయ పక్షంతోను పొత్తు పెట్టుకోదని గణతంత్ర పరిషత్తు పార్లమెంటరీబోర్డుఅధ్యక్షుడు శ్రీ ప్రతాప్ సింగ్ శేఖరిదేవ్ నేడిక్కడ అన్నారు

కన్నడుటలేదు

నా కుమార్తె కొడాలి బాబురావు, వయస్సు 18 సం॥ లు, ఛామన చాయ, ఎత్తుముక్కు మెడలో సాయిబాబా బొమ్మ ఉండును 7-2-61 న యింటి నుండి వెళ్ళిపోయినాడు పై కుర్రవాని జాడగాని లేక పట్టి అప్పజెప్పిన తగినబహుమతి ఇవ్వబడును.

కొడాలి రామలింగయ్య
వెంకటేశ్వర మైదానం ఎదురుగుండా
బావాజీపేట విజయవాడ 2

ప్రకటన

ఖమ్మం సబార్డినేటు జడ్జి కోర్టులో
O S No 4 of 60
పసుపుత్తి శామేశ్వరమ్మ వాది
మరియు
పసుపుత్తి వెంకటరామశాస్త్రి
వగైరా ప్రతివాదులు-

1 పసుపుత్తి రామకోటేశ్వరశర్మ S/o వెంకటకృష్ణశాస్త్రి, బ్రాహ్మణుడు, వయస్సు 36 సంవత్సరములు, వృత్తి వ్యవసాయము - గవర్నరుపేట, విజయవాడ-కృష్ణాజిల్లా

2 పసుపుత్తి ఆదినారాయణమూర్తి శాస్త్రి S o వెంకట కృష్ణశాస్త్రి, బ్రాహ్మణ, వయస్సు 32 సంవత్సరములు స్పెషల్ ఇన్‌స్పెక్టర్, డైరెక్టరు ఎల్లిక్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసు హైద్రాబాదు

3 పసుపుత్తి నరసింహారావు S/o వెంకట కృష్ణశాస్త్రి, వయస్సు 28 సంవత్సరాలు, స్టూడెంటు, గవర్నరుపేట, విజయవాడ

4 పసుపుత్తి శ్రీరామచంద్రమూర్తి S/o వెంకటకృష్ణశాస్త్రి వయస్సు 26 సం॥ జూనియర్ ఇంజనీర్, R/o చిక్కడపల్లి-హైద్రాబాదు.

పై ప్రతివాదులకు యందుమూలముగా తెలియ జేయునదేమనగా పైకాంబరుదావాలో పైప్రతివాదుల హాజరు నిమిత్తం ది 28-2-1961 న వాయిదా వేసినారు కాన ఆరోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా కాని, వకీలుద్వారా కానిహాజరై జవాబు ఇచ్చుకోవలెను- లేనియెడల పై దావా మీ పరోక్షములో విచారణ జరిగి తగు ఉత్తర్వులు కాబడునని తెలుసుకోగలరు

కె వి కృష్ణమూర్తి,
వాదితరపు స్పీడరు, ఖమ్మం

విజయవంతమైన 2 వ వారం
యస్ పి పిక్చర్సు
జాలీనోట్
దేవానంద్ మధుబాల హెలెన్ ఓంప్రకాశ్
దర్శకత్వం: శక్తిసామంత్ ★ మ్యూజిక్ ఓ పి నయ్యార్
విజయవాడ-మారుతీ గుంటూరు-శేష్‌మహల్
వైజాగ్ - శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్

టినోపాల్

పిల్లతో స్నేహము చేయండి

ఆమెను మీరు ప్రతి చోట చూడగలరు—నూలు మరియు రేయాన్‌లను తెల్లగా చేసే టినోపాల్ బి వి ఎన్ క్రొత్త, ఆకర్షణీయమైన ప్రత్యేక తగలిగిన కార్టను మీద

ఆమెను మీరు పూర్తిగా నమ్మగలరు ఎందుకంటె మీరు కల్తీ సరకు కొనకుండా రక్షణనిచ్చుటకు గెయిగీ ట్రేడు మార్కు రిజిస్టరుచేయబడినది

ఆమెను మీరు రూఢి చేసుకోగలరు—ఎందుకంటె 25 గ్రాముల టినోపాల్ పట్టే పారదర్శకమైన ప్లాస్టిక్ కంటెయినరు చోరనిరోధకమైన సీలును కలిగియున్నది



టినోపాల్ బివిఎన్
తెల్ల దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

టినోపాల్ కె ఆర్ గెయిగి ఎస్ ఎ బసెల్ స్విట్జర్లాండ్ వారి రిజిస్టరుచేయబడిన ట్రేడు మార్కు

తయారుచేయువారు: సుహృద్ గెయిగి ప్రైవేట్ లిమిటెడ్ వారి వారి బరోడా

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు సుహృద్ గెయిగి ప్రైవేట్ లిమిటెడ్ ఎ ఒ బాక్స్ 965 బొంబాయి 1

TEL 36874-36 17

స్టాకిస్టులు పాండురంగ కలర్ కంపెనీ, పులిపాటివారివీధి, విజయవాడ-1

సంపాదకవర్గం: కొటారు హనుమంతరావు (అధ్యక్షులు), కాత్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర విస్తార సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాత్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-2